


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 251 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల శనివారం 16 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 251 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA SAT 16 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## చంద్రబాబు సంచలన నిర్ణయం... కేవలం ఆన్ లైన్ లోనే మహానాడు!

- పొదుపు చర్యలు ప్రకటించిన ప్రధాని మోదీ
- నెల్లూరులో మహానాడు నిర్వహణకు ఇప్పటికే ముమ్మర ఏర్పాట్లు
- మోదీ పిలుపు నేపథ్యంలో చంద్రబాబు కీలక నిర్ణయం
- హైబ్రిడ్ విధానంలో రెండ్రోజుల పాటు టీడీపీ మహానాడు
- ఎన్టీఆర్ భవన్ లో స్టేజి ఏర్పాటు... రాష్ట్రవ్యాప్తంగా స్క్రీన్లపై ప్రసారం



పెన్ పవర్ డెస్క్:టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు పొదుపు చర్యల్లో భాగంగా టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని ఈ ఏడాది కేవలం ఆన్ లైన్ లోనే జరపాలని నిర్ణయించారు.

వాస్తవానికి ఈ నెల 27, 28, 29 తేదీల్లో నెల్లూరులో ఘనంగా మహానాడు నిర్వహించేందుకు ఏర్పాట్లు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయి. అయితే, ప్రధాని మోదీ పశ్చిమాసియా సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంధన పొదుపుపై జాతికి దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు పొదుపు చర్యలు పాటిస్తూ అందరికీ

- మిగతా 2లో




- చిన్న చేపల అరెస్ట్‌తో కేసు ముగిసిందా..?
- అసలు తిమింగలాలు ఇంకా బయటేనా..?
- సెటిల్మెంట్ సామ్రాజ్యానికి రాజకీయ అండ ఎవరిది..?
- పోలీస్-మధ్యవర్తులు-నే తల మధ్య గోప్య ఒప్పందాలేమిటి..?
- డీఎస్పీ కార్యాలయం వరకు విస్తరించిన అంతర్గత లింకులపై సంచలన ఆరోపణలు
- గూడెంలో బయటపడని పేర్లు..!
- తదుపరి ఎపిసోడ్‌లో మరిన్ని పేర్లు..?

- మిగతా 2లో

**ఎడిటర్, పెన్ పవర్ తాడేపల్లి గూడెం/ భీమవరం మే 15:**

ఒక ఎస్సై అరెస్ట్‌తో కథ ముగిసిందని భావించినవారికి గూడెం వ్యవహారం ఇప్పుడు మరింత మరో పెద్ద మలుపు తిరుగుతుంది. బయటకు కనిపించింది చిన్న చేప మాత్రమేనని... అసలు తిమింగలాలు ఇంకా నీటిలోనే తిరుగుతున్నాయనే చర్చ గూడెం రాజకీయ, పోలీస్, మధ్యవర్తుల వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సెటిల్మెంట్ రాజకీయం, అధికార దుర్వినియోగం, కోట్ల రూపాయల డీల్స్ వెనుక ఉన్న అసలు శక్తులు ఎవరు అన్న దానిపై పెన్ పవర్ లోతైన పరిశీలన ప్రారంభించింది.



## తొలకరి కబురు... ఈ నెల 26నే కేరళకు రుతుపవనాలు

- ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే రానున్నాయని ఐఎండీ ప్రకటన
- సాధారణ తేదీ జూన్ 1 కాగా, మే 26నే కేరళను తాకే అవకాశం
- నాలుగు రోజులు అటూఇటూగా ఉండొచ్చని తెలిపిన భారత వాతావరణ శాఖ
- ఆధునిక స్టాటిస్టికల్ మోడల్ ఆధారంగా ఈ అంచనాను విడుదల చేసిన ఐఎండీ
- గత 21 ఏళ్లలో ఐఎండీ అంచనాలు ఒక్కసారి మినహా దాదాపుగా నిజ

దేశవ్యాప్తంగా ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ (IMD) చల్లని కబురు అందించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ముందుగానే దేశంలోకి ప్రవేశించనున్నాయని అధికారికంగా ప్రకటించింది.

వివరాలు 2లో..



## గ్లోబల్ డిఫెన్స్ మ్యాప్‌లో ఏపీ.. పవన్ కల్యాణ్ ప్రశంసలు

- పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన
- చారిత్రాత్మక ఘట్టమన్న పవన్ కల్యాణ్
- పారిశ్రామికంగా ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్య

- మిగతా 2లో



## రక్షణ హబ్‌గా రాయలసీమ.. పుట్టపర్తిలో స్టెల్త్ ఫైటర్ జెట్ ప్రాజెక్టుకు భూమిపూజ...

- పుట్టపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి పాల్గొన్న సీఎం చంద్రబాబు
- రూ.15,803 కోట్ల పెట్టుబడితో ఐదో తరం యుద్ధ విమానాల తయారీ
- రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని సీఎం హామీ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌ను రక్షణ, వైమానిక రంగంలో కీలక కేంద్రంగా మార్చే దిశగా శుక్రవారం భారీ ముందడుగు పడింది. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో సుమారు రూ.15,803 కోట్ల భారీ వ్యయంతో ఏర్పాటు చేయనున్న అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన

- మిగతా 2లో

## వాళ్లు ముగ్గురు 75 ఏళ్ల కుర్రాళ్లు... వాళ్లది పవర్ ఫుల్ కాంబో

- పుట్టపర్తిలో ఏఎంసీఏ స్టెల్త్ ఫైటర్ జెట్ ప్రాజెక్ట్‌కు భూమిపూజ
- మోదీ, రాజ్ నాథ్, చంద్రబాబు 75 ఏళ్ల కుర్రాళ్లు అంటూ లోకేష్ ప్రశంసలు
- వారిలో 25 ఏళ్ల యువకులు ఉన్నారని, వారి స్పీడ్ తట్టుకోలేమన్న లోకేష్
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఐరన్ మ్యాన్‌గా అభివర్ణన



పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు.. వీరంతా 75 ఏళ్ల కుర్రాళ్లు

- మిగతా 2లో

## వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లోనే నీట్ యూజీ

- వచ్చే ఏడాది నుంచి నీట్ యూజీ పరీక్ష పూర్తిగా కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహణ
- పేపర్ లీకేజీతో రద్దయిన పరీక్షను జూన్ 21న మళ్లీ నిర్వహించనున్నట్లు ప్రకటన
- నీట్ పేపర్ లీకేజీపై సీబీఐతో లోతైన విచారణకు ఆదేశించినట్లు తెలిపిన కేంద్రమంత్రి
- ఈ-ఎగ్జామ్ కోసం విద్యార్థులకు ఫీజు వాపస్, ఉచితంగా పరీక్ష నిర్వహణ
- పరీక్షకు వారం ముందు సెంటర్ సిటీని ఎంచుకునే వెసులుబాటు

- మిగతా 2లో





## యూఏఈ పర్యటనలో ప్రధాని మోదీ..

### కీలక ఒప్పందాలపై సంతకాలు

- పశ్చిమాసియా సంక్షోభం వేళ యూఏఈలో ప్రధాని మోదీ పర్యటన
- ఇంధన భద్రత, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే ప్రధాన లక్ష్యం
- ఎల్పీజీ, పెట్రోలియం నిల్వలపై కుదిరిన కీలక ఒప్పందాలు
- భారత్‌లో 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు యూఏఈ అంగీకారం
- గుజరాత్‌లో షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటుకు మరో కీలక ఎంఓయూ

వివరాలు 2లో..




## పోక్సో కేసులో.. కానిస్టేబుల్ కు 30 ఏళ్ల జైలు శిక్ష

పెన్ పవర్ డెస్క్: బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ లో నమోదైన పోక్సో కేసులో సంచలన తీర్పు చెప్పింది పోక్సో స్పెషల్ కోర్టు. ఈ కేసులో దోషిగా తేలిన కానిస్టేబుల్ కు 30ఏళ్ల జైలు శిక్ష విధించింది. బాధిత మైనర్ కు లక్ష రూపాలయ పరిహారం

- మిగతా 2లో

## 'చేప ప్రసాదం' కోసం సిద్ధమవుతున్న హైదరాబాద్

- ప్రతి ఏటా ప్రతిష్ఠాత్మకంగా జరిగే మృగశిర కార్తె చేప ప్రసాదం కార్యక్రమం
- ఆస్తమా, శ్వాసకోశ సమస్యలలో బాధ పడేవారికి ఔషధంగా చేప ప్రసాదం
- ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్



- మిగతా 2లో

## పోక్సో కేసులో బండి సంజయ్ ఫొటోలు, వీడియోల వాడొద్దు.. సిటీ సివిల్ కోర్టు ఆదేశం

పెన్ పవర్ డెస్క్: తన కొడుకు బండి భగీరథ్ కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ ఫొటోలు, వీడియోలు వాడొద్దని సిటీ సివిల్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. బండి భగీరథ్ కేసులో తన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో, యూట్యూబ్




- మిగతా 2లో

# ఎడిటర్ వ్యూ

## వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లోనే నీట్ యూజీ

దేశవ్యాప్తంగా వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ యూజీ (చీజుఖు ఖ+) పరీక్షా విధానంలో కేంద్ర ప్రభుత్వం కీలక సంస్కరణను ప్రకటించింది. వచ్చే ఏడాది నుంచి ఈ పరీక్షను పూర్తిగా కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించనున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. జాతీయ ప్రవేశ పరీక్షల వ్యవస్థలో ఇది ఒక ప్రధాన సంస్కరణగా నిలవనుంది. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... పేపర్ లీకేజీ కారణంగా రద్దు చేసిన నీట్ యూజీ 2026 పరీక్షను తిరిగి జూన్ 21న నిర్వహించనున్నట్లు ధ్రువీకరించారు. దీనికి సంబంధించిన అడ్మిట్ కార్డులను జూన్ 14 నాటికి జారీ చేస్తామని తెలిపారు. మే 3న పరీక్ష నిర్వహించగా, మే 7న "గెస్ పేపర్" గురించి ఆందోళనలు వ్యక్తమయ్యాయని, కొద్ది రోజుల్లోనే పేపర్ లీక్ అయినట్లు అధికారులు నిర్ధారించారని ఆయన వివరించారు. "లీకేజీ వాస్తవమని తేలిన వెంటనే, విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకూడదని నిర్ణయించుకుని మే 12న పరీక్షను రద్దు చేశాం" అని ప్రధాన్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో అవకతవకలను, అసాంఘిక శక్తులను ఏమాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ పేపర్ లీకేజీ ఘటనపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) తో లోతైన విచారణ జరిపిస్తామని, దీని మూలాలను కనుగొనాలని ఏజెన్సీలను ఆదేశించినట్లు చెప్పారు. "కష్టపడి చదివే విద్యార్థుల సీట్లను ఏ మాఫియా కూడా లాక్కోవడానికి వీల్లేదు. విద్యార్థుల నమ్మకమే మాకు అత్యంత ముఖ్యం" అని ఆయన అన్నారు. గతంలో ఇలాంటి సంఘటనల నేపథ్యంలోనే రాధాకృష్ణన్ కమిటీని ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఆ కమిటీ సిఫార్సులను అమలు చేసినప్పటికీ, పరీక్షల నిర్వహణలో లోపం జరిగిందని అంగీకరించారు. సుప్రీంకోర్టు సిఫార్సు మేరకు ఏర్పాటైన ఎన్‌టీఏలో నిరంతర సంస్కరణలు జరుగుతున్నాయని, 'జీరో-ఎర్రర్' పరీక్షల నిర్వహణకు వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రద్దయిన పరీక్షకు హాజరైన అభ్యర్థులకు వారి పరీక్ష ఫీజును తిరిగి వాపసు ఇస్తామని, త్వరలో నిర్వహించే రీ-ఎగ్జామ్‌ను ఉచితంగా నిర్వహిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం పరీక్షకు వారం రోజుల ముందు తమకు నచ్చిన పరీక్షా నగరాన్ని ఎంచుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వీలైనంత వరకు రవాణా సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.

## రక్షణ హబ్‌గా రాయలసీమ.. పుట్టపర్తిలో స్టెల్త్ ఫైటర్ జెట్ ప్రాజెక్టుకు భూమిపూజ...

- మొదటి పేజి తరువాయి

చేశారు. ఈ కార్యక్రమం ద్వారా దేశీయంగా ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్‌ల అభివృద్ధి, తయారీకి మార్గం సుగమం కానుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఏఎంసీఏ ప్రాజెక్టుతో పాటు అనకాపల్లి జిల్లాలో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) నావల్ సిస్టమ్స్ యూనిట్, కర్నూలులో ఏర్పాటు చేయనున్న 'డ్రోన్ సిటీ' సహా మొత్తం రూ. 4,145 కోట్ల విలువైన మరో 12 రక్షణ ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. దేశానికి ఆంధ్రప్రదేశ్ రక్షణ కవచంగా నిలుస్తోందన్నారు. "ఒకప్పుడు రతనాల సీమగా ఉన్న రాయలసీమను మళ్లీ అదే స్థాయికి తీసుకెళ్లే బాధ్యత నాది. కడప స్టీల్ ప్లాంట్ పనులను జూన్‌లో ప్రారంభించి 2028 నాటికి పూర్తి చేసి సీమకు కానుకగా ఇస్తాం," అని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం పేర్కొంది. శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన రక్షణ ఉత్పత్తుల ప్రదర్శనను సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మంత్రి లోకేష్ తిలకించారు. ఇందులో అత్యాధునిక క్షిపణులు, తుపాకులు, హ్యాండ్ గ్రెనేడ్లు, యుద్ధ విమానం ప్రోటోటైప్‌లను పరిశీలించారు. ఈ ప్రాజెక్టులను డీఆర్‌డీవో ఆధ్వర్యంలోని ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ) అభివృద్ధి చేస్తోంది.

## పోక్సో కేసులో బండి సంజయ్ ఫొటోలు, వీడియోల వాడొద్దు.. సిటీ సివిల్ కోర్టు ఆదేశం

- మొదటి పేజి తరువాయి

ఛానళ్లలో వాడుతూ తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని వెంటనే ఫొటోలు, వీడియోలను తొలగించేలా ఆదేశాలు జారీ చేయాలని సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ వేశారు బండి సంజయ్. విచారణ చేపట్టిన కోర్టు.. ఈ కేసులో బండి సంజయ్ ఫొటోలు,వీడియోలు వాడొద్దని, అలా వాడితే మీడియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. తన కొడుకు బండి భగీరథ్ కేసులో తన పేరు, ఫొటోలు, వీడియోలు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని శుక్రవారం (మే15) హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు కేంద్ర మంత్రి బండి సంజయ్. తన ప్రతిష్టకు భంగం కలిగించేలా ప్రచారం జరుగుతోందని తన పేరుతో ఇప్పటివరకు సోషల్ మీడియాలో, యూట్యూబ్ ఛానళ్లలో ఉన్న వీడియోలను తొలగించాలని కోర్టును కోరారు. మంత్రి బండి సంజయ్ పిటిషన్ విచారణ చేపట్టిన సిటీ సివిల్ కోర్టు ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

బండి భగీరథ్ కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్ పేరును వాడొద్దంటూ గ్యాగ్ ఆర్డర్ జారీ చేసి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు..?బండి భగీరథ కేసు విషయంలో బండి సంజయ్ పేరును ఎక్కడా ఉపయోగించరాదని స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో ఇప్పటివరకు అప్లోడ్ చేసిన వీడియోలను డిలీట్ చేయాలని, అలా చేయకుంటే అలాంటి మీడియాపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

# పరిధి దాటుతున్న తిమింగలాలు..!

**1. అసలు తిమింగలం ఎక్కడ?**
కేసులో ఇప్పటికే ఒకరిపై చర్యలు జరిగినప్పటికీ... అసలు వ్యవహారాన్ని నడిపించిన కీలక వ్యక్తులు ఇంకా బయటే ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం ఫీల్డ్ స్థాయిలో పనిచేసిన వారినే బలి పశువులుగా మార్చే ప్రయత్నం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి.

**2. రాజకీయ శక్తుల అండ ఎవరికీ?**
గూడెం పరిధిలో కొందరు ప్రజాప్రతినిధుల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ నేతల పేర్లు కూడా చర్చకు వస్తుండటం సంచలనంగా మారింది. సెటిల్మెంట్ల ద్వారా వచ్చిన డబ్బు ఎక్కడికి వెళ్లిందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

3. సెటిల్మెంట్ బ్యాచ్ అసలు నాయకత్వం ఎవరి చేతుల్లో?
స్థానికంగా పని చేసే కొందరు వ్యక్తులు కేవలం ఫ్రంట్ మాత్రమేనని... అసలు ఆదేశాలు మరో కేంద్రం నుంచి వస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. బాధితులు కూడా ఇదే విషయాన్ని ప్రైవేట్‌గా చెబుతున్నట్టు సమాచారం.

**4. మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న కీలక వ్యక్తులు ఎవరు?**
వ్యాపారులు, రియల్ ఎస్టేట్ వర్గాలు, కొందరు స్థానిక ప్రభావశీలులు... వివాదాల్లో రాజీ పేరుతో రంగంలోకి దిగుతున్నట్టు తెలుస్తోంది. పోలీస్ స్టేషన్‌కు వెళ్లకముందే డీల్స్ క్లోజ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**5. ప్రభుత్వ శాఖల్లో మరిన్ని తిమింగలాలున్నాయా?**
రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ విభాగాల్లో కొన్ని అనుమానాస్పద లింకులపై ఇప్పుడు చర్చ నడుస్తోంది. ఫైళ్లు కదలడానికి ప్రత్యేక వ్యవస్థ పని చేస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి.

6. పోలీస్--రాజకీయ--మధ్యవర్తుల లింకులు
ఈ మూడు వర్గాలు కలిసి పనిచేశాయా? అనే అనుమానం బలపడుతోంది. బాధితుల ఫిర్యాదులు ఎందుకు నమోదు కాలేదన్న ప్రశ్నలు ఇప్పుడు కీలకంగా మారాయి.

**7. పోలీస్ శాఖలో అసలు అవినీతి తిమింగలం ఎవరు?**
కీలక అధికారుల పేర్లు బయటకు రాకుండా తీవ్రంగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం ఉంది. లోపలి విచారణలో కీలక విషయాలు బయటకు రావచ్చని సమాచారం.

**8. "బాదం పప్పు" నుంచి డీఎస్పీ కార్యాలయం లో అప్పా వరకు ఉన్న రహస్య సంబంధం ఏంటి?**
స్థానికంగా కోడ్ పేర్లతో వ్యవహరించే కొందరు వ్యక్తులు ఉన్నారన్న ప్రచారం ఉంది. డీఎస్పీ కార్యాలయం వరకు లింకులు ఉన్నాయా? అన్న కోణంలో కూడా పరిశీలన జరుగుతోందని సమాచారం.




**9. "పరిధి దాటుతున్నావ్... జాగ్రత్త" అంటూ**
ఇటీవల ఓ సీ ఐ స్థాయి అధికారి ఆ తిమింగలానికి వార్నింగ్ ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. ఆ హెచ్చరిక ఎవరికి? ఎందుకు? అన్నది ఇప్పుడు ఆసక్తికర అంశంగా మారింది.

**10. నాయకుడి ఇంటి వద్ద ఎందుకు కాపలా?**
శుక్రవారం ఉదయం నుంచి ఓ కీలక రాజకీయ నాయకుడి ఇంటి వద్ద ఆ పప్పు తిమింగలం పడిగాపులు కాస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం ప్రకారం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఏదైనా కీలక డ్యామేజ్ జరగకుండా ఆ నాయకుడు కంట్రోల్ చేస్తాడనే ఆశ తో ఆ పప్పు చేయని ప్రయత్నాలు లేవని ? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**బాధితులు ముందుకు వస్తారా? :**
ఇప్పటివరకు భయంతో నోరు విప్పని పలువురు బాధితులు ఇప్పుడు బయటకు రావడానికి సిద్ధమవుతున్నారన్న సమాచారం కూడా ఉంది. మరిన్ని ఫిర్యాదులు మరికొన్ని తిమింగలాలపై వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఈ వ్యవహారంలో పేర్లు బయటకు రాని అసలు సూత్రధారులు ఎవరు?

ఎవరెవరు ఎంత సంపాదించారు?

ఎవరెవరు రక్షణ కల్పించారు?

**అన్న అంశాలపై పెన్ పవర్ వచ్చే ఎపిసోడ్‌లో మరిన్ని సంచలన విషయాలు ...!?**

**"చిన్న చేపలు చిక్కాయి... అసలు తిమింగలాలు ఎప్పుడు?" అన్నదే ఇప్పుడు గూడెం ప్రజల ప్రశ్న.... మరి ఆ తిమింగలాలు ఏసీబీ వాళ్లకు చిక్కుతాయా లేక తప్పించుకుంటాయా వేచి చూడాల్సిందే...**

## యూఏఈ పర్యటనలో ప్రధాని మోదీ.. కీలక ఒప్పందాలపై సంతకాలు

పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు, అంతర్జాతీయ ఇంధన సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో పర్యటిస్తున్నారు. దేశంలో నాలుగేళ్ల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన తరుణంలోనే ఈ పర్యటన జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్ ఇంధన భద్రతను పటిష్ఠం చేసుకోవడం, ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం.

అబుదాబిలో యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో ప్రధాని మోదీ ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన భద్రత, రక్షణ సహకారం, ప్రజా సంబంధాలు వంటి కీలక అంశాలపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు కుదిరాయి. ముఖ్యంగా ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ), వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలకు సంబంధించి రెండు ముఖ్యమైన అవగాహన ఒప్పందాలపై (ఎంఓయూ) సంతకాలు జరిగాయి. వీటితో పాటు ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ భాగస్వామ్యం కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌పైనా అంగీకారానికి వచ్చారు. గుజరాత్‌లోని ద్వారక జిల్లా వడినార్‌లో షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధించిన ఎంఓయూపైనా సంతకాలు చేశారు. ఈ ఒప్పందాలతో పాటు భారత మౌలిక సదుపాయాలు, ఆర్‌బీఎల్ బ్యాంక్, సమ్మాన్ క్యాపిటల్‌లో 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు యూఏఈ ప్రకటించింది. ఇది భారత్ ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం నేపథ్యంలో యూఏఈపై ఇరాన్ జరిపిన దాడులను ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. గల్ఫ్ ప్రాంతంలో భారత్‌కు కీలక భాగస్వామిగా ఉన్న యూఏఈతో ఈ తాజా ఒప్పందాలు వ్యూహాత్మక, ఆర్థిక సంబంధాలను కొత్త శిఖరాలకు చేర్చనున్నాయి. సుమారు 45 లక్షల మందికి పైగా భారతీయులు నివసిస్తున్న యూఏఈలో వారి సంక్షేమం గురించి కూడా ఈ పర్యటనలో చర్చకు వచ్చింది. ప్రస్తుత సంక్షోభ సమయంలోనూ యూఏఈ భారత్‌కు అత్యంత నమ్మకమైన ఇంధన భాగస్వామిగా కొనసాగుతుండటం గమనార్హం.

## 'చేప ప్రసాదం' కోసం సిద్ధమవుతున్న హైదరాబాద్

హైదరాబాద్‌లో ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగే 'మృగశిర కార్తె చేప ప్రసాదం' పంపిణీకి రంగం సిద్ధమైంది. ఈ ఏడాది జూన్ 8వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్ ప్రియాంక, బత్తిన కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు ఈ కార్యక్రమానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని మంత్రి పోలీసులను ఆదేశించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ మేనేజ్మెంట్, క్యూ లైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దశాబ్దాలుగా బత్తిన గౌడ్ కుటుంబం ఈ చేప ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేస్తోంది. ఉబ్బసం, ఇతర శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారికి ఇది గొప్ప ఉపశమనాన్ని ఇస్తుందని భక్తుల నమ్మకం. ఒక చిన్న బతికున్న చేప పిల్ల నోటిలో మూలికా మిశ్రమాన్ని ఉంచి, దానిని రోగి చేత మింగిస్తారు. చేపలు తీసుకోని వారి కోసం బెల్లంతో కలిపిన ప్రత్యేక మూలికా మిశ్రమాన్ని అందిస్తారు.

## తొలకరి కబురు... ఈ నెల 26నే కేరళకు రుతుపవనాలు

- మొదటి పేజి తరువాయి

సాధారణంగా జూన్ 1న కేరళను తాకే రుతుపవనాలు, ఈసారి ఐదు రోజులు ముందుగా, అంటే మే 26నే తీరాన్ని తాకే అవకాశం ఉందని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం, ఈ తేదీకి నాలుగు రోజులు అటూఇటూగా రుతుపవనాలు కేరళలో ప్రవేశించవచ్చు. అంటే మే 22 నుంచి మే 30 మధ్య ఎప్పుడైనా నైరుతి రుతుపవనాల రాక ఉండొచ్చని అర్థం చేసుకోవాలి. రుతుపవనాల ఆగమనంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా నమోదవుతున్న తీవ్ర ఉష్ణోగ్రతల నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. వేసవి కాలం ముగిసి, వర్షాకాలం ప్రారంభానికి ఇది సూచికగా నిలుస్తుంది. ఐఎండీ 2005 నుంచి కేరళలో రుతుపవనాల ప్రవేశ తేదీపై అంచనాలను వెలువరిస్తోంది. ఇందుకోసం దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యాధునిక స్టాటిస్టికల్ మోడల్‌ను ఉపయోగిస్తోంది. వాయువ్య భారతదేశంలో కనీస ఉష్ణోగ్రతలు, ద్వీపకల్పంలో రుతుపవనాలకు ముందు కురిసే వర్షపాతం, ఆగ్నేయ హిందూ మహాసముద్రంలోని గాలుల వేగం సహా మొత్తం ఆరు అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ అంచనాను రూపొందిస్తారు. గత 21 సంవత్సరాలుగా (2005-2025) ఐఎండీ విడుదల చేసిన అంచనాలు దాదాపుగా కచ్చితంగా ఉన్నాయి. కేవలం 2015లో మాత్రమే అంచనా తప్పింది. గత ఆరేళ్ల గణాంకాలను పరిశీలిస్తే, వాస్తవ తేదీకి, అంచనా తేదీకి కేవలం ఒకటి రెండు రోజుల తేడా మాత్రమే ఉండటం ఈ మోడల్ కచ్చితత్వానికి నిదర్శనం. ఈ నేపథ్యంలో తాజా అంచనా కూడా నిజమై, దేశ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు సకాలంలో ఊరట లభిస్తుందని అందరూ ఆశిస్తున్నారు.

## చంద్రబాబు సంచలన నిర్ణయం... కేవలం ఆన్ లైన్ లోనే మహానాడు!

- మొదటి పేజి తరువాయి

ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పుడు మహానాడును ఆన్ లైన్ లో హైబ్రిడ్ విధానంలో నిర్వహించాలని ప్రకటించడం ద్వారా ఆ పొదుపు చర్యలను మరింత ముందుకు తీసుకెళ్లారు. ఆన్ లైన్ లో మహానాడును ఈ నెల 27, 29 తేదీల్లో నిర్వహించనున్నారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ లో ఒక వేదిక నిర్మించి దానిపై పొలిట్ బ్యూరో సభ్యులు ప్రసంగించనున్నారు. ఈ హైబ్రిడ్ మహానాడు కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,845 క్లస్టర్లలో ఎలక్ట్రానిక్ స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్టీఆర్ భవన్ నుంచి పొలిట్ బ్యూరో సభ్యులు పాల్గొనేలా ఏర్పాట్లు చేయనున్నారు.

## పోక్సో కేసులో.. కానిస్టేబుల్ కు 30 ఏళ్ల జైలు శిక్ష

- మొదటి పేజి తరువాయి

ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. వివరాల్లోకి వెళితే..

హైదరాబాద్ సిటీ పరిధిలోని బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ లో నమోదైన మైనర్ పై కానిస్టేబుల్ అత్యాచారం కేసులో శుక్రవారం (మే15) పోక్సో స్పెషల్ కోర్టు తీర్పు చెప్పింది. ఈ కేసులో నిందితుడైన కానిస్టేబుల్ వరదరాజ్ సుదేశ్ ను పై నమోదు అత్యాచారం కేసులో నేరం రుజువు కావడంతో పోక్సో ప్రత్యేకకోర్టు వెల్లడించింది. కానిస్టేబుల్ వరదరాజ్ సుదేశ్ కు 30 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ12వేల జరిమానా విధించింది. బాధితురాలికి 1లక్ష రూపాయలు పరిహారంగా ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

## గ్లోబల్ డిఫెన్స్ మ్యాప్‌లో ఏపీ.. పవన్ కల్యాణ్ ప్రశంసలు

ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ డిఫెన్స్ మ్యాప్‌లో నిలిపే దిశగా రూ. 15,803 కోట్ల భారీ పెట్టుబడితో కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా ప్రాజెక్టులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఏపీ పారిశ్రామిక చరిత్రలోనే ఇదొక చారిత్రాత్మక ఘట్టమని ఆయన అభివర్ణించారు.

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 650 ఎకరాల్లో ఏర్పాటు కాబోతున్న 'ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ అండ్ ఫ్లైట్ టెస్ట్ సెంటర్' దేశ రక్షణలో కీలకం కానుంది. స్వదేశీ సాంకేతికతతో తయారవుతున్న ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానం 'ఆమ్కా' ప్రాజెక్టులో ఏపీ భాగస్వామ్యం కావడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఇది ప్రధాని మోదీ 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి మరింత బలాన్ని చేకూరుస్తుందని తెలిపారు. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో సుమారు 7,500 మంది యువతకు హై-వాల్యూ టెక్నాలజీ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. కేవలం విమానాల తయారీ మాత్రమే కాకుండా, రాష్ట్రంలో అత్యాధునిక 'డ్రోన్ ఎకోసిస్టమ్'ను అభివృద్ధి చేయడం ద్వారా డ్రోన్ టెక్నాలజీలో కూడా ఏపీ అగ్రగామిగా నిలవబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని పవన్ కొనియాడారు. ఈ భారీ ప్రాజెక్టు ఏపీకి రావడానికి సహకరించిన ప్రధాని మోదీకి, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వాళ్లు ముగ్గురు 75 ఏళ్ల కుర్రాళ్లు... వాళ్లది పవర్ ఫుల్ కాంబో

- మొదటి పేజి తరువాయి

అంటూ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వారి వయసు 75 ఏళ్లయినా, వారిలో 25 ఏళ్ల యువకులు ఉన్నారని, వారి స్పీడ్ చూస్తుంటే తనకు ఆశ్చర్యం వేస్తుందని అన్నారు. ఈ ముగ్గురి వేగాన్ని తట్టుకోవడం ఎవరి వల్లా కాదని లోకేష్ వ్యాఖ్యానించారు. వీరిది పవర్ ఫుల్ కాంబినేషన్ అని కొనియాడారు.

పుట్టపర్తిలో అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) స్టెల్త్ ఫైటర్ జెట్ ప్రాజెక్టు భూమిపూజ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో కలిసి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టుతో ఉమ్మడి అనంతపురం జిల్లా చరిత్ర మారబోతోందని లోకేష్ అన్నారు. రక్షణ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు రానున్నాయని, యువత ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, పాకిస్థాన్‌కు గట్టి జవాబిచ్చిన 'ఆపరేషన్ సిందూర్'ను గుర్తుచేస్తూ, దాని వెనుక ఉన్న అసలైన శక్తి, ఐరన్ మ్యాన్ కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అని లోకేష్ ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా ఏపీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# రైతు బజార్ శంకుస్థాపన రూ. 2 కోట్లతో ఆధునిక రైతుబజార్ రూప కల్పన.... పెమ్మసాని..





గుంటూరు, పెన్ పవర్, మే, 15, నగరంలో మూడు రైతు బజార్లో ఉన్న ఆధునిక సౌకర్యాలు లేక ప్రజలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా రూ ఆరు కోట్లతో ఆధునిక సౌకర్యాలతో 100 షాపుల తో ఈ రైతు బజార్ నిర్మిస్తున్నాం. అని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. పశ్చిమ నియోజకవర్గంలోని పట్టాభిపురంలో ఆధునిక రైతు బజార్ నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి తో కలిసి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ...రైతు బజార్ అనే ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో 1999లో ప్రారంభమైంది.రైతులను నేరుగా వినియోగదారులతో అనుసంధానం చేస్తూ మధ్యవర్తులు లేకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా రైతు బజార్లను తీసుకొచ్చారు. గుంటూరులో మూడు రైతు బజార్లు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు సరైన ఆధునిక సౌకర్యాలు లేక ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పార్కింగ్, టాయిలెట్స్, పరిశుభ్రత, సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్ల పూర్తి స్థాయిలో ఉపయోగపడలేకపోయాయి. ఇప్పుడు దాదాపు రూ. 6 కోట్లతో ఆధునిక రైతు బజార్ నిర్మాణం చేపడుతున్నాం.ఇందులో ప్రభుత్వ స్థలం, మున్సిపల్ స్థలం వినియోగిస్తూ సుమారు 11 వేల స్క్వేర్ ఫీట్ల విస్తీర్ణంలో నిర్మాణం జరుగుతుంది.మొత్తం 100 షాపులు ఏర్పాటు చేయనున్నాం.ఇందులో రైతులకు, మహిళా సంఘాలకు, కమర్షియల్ వినియోగానికి ప్రత్యేకంగా షాపులు కేటాయిస్తాం.భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని జి +1 లేదా జి +2 నిర్మాణ విధానంలో డిజైన్లు రూపొందిస్తున్నారు. మున్సిపాలిటీ, ఇతర శాఖల మధ్య సమన్వయం లేక అనేక సంవత్సరాలు పెండింగ్‌లో ఉండిపోయింది. గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి ఈ సమస్యను నా దృష్టికి తీసుకువచ్చారు.అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేయడంతో ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు ప్రారంభ దశకు వచ్చింది.గల్లా మాధవి , అప్పారావు బాధ్యతగా పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు పదవులను అలంకారంగా కాకుండా బాధ్యతగా తీసుకుంటే ప్రజల్లో మంచి పేరు వస్తుంది.కాంట్రాక్టర్లు నాణ్యతతో పనులు పూర్తి చేయాలి. బాత్రూమ్స్, పార్కింగ్, ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు విశాలంగా ఉండే విధంగా నిర్మాణం చేపట్టాలి. ఈ రైతు బజార్ పూర్తయితే గుంటూరు నగరానికి మరో ఆధునిక వాణిజ్య కేంద్రంగా మారుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి , మిర్చి యార్డ్ చైర్మన్ అప్పారావు , జనసేన కార్యదర్శి గాదే వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# నీటి అవసరాలు తీర్చే చెరువుల్ని..

## ప్రజల ఆరోగ్య, ఆహ్లాద కేంద్రాలుగా మార్చండి : ప్రత్తిపాటి

**రూ.3.26 కోట్లతో చేపట్టనున్న తాగునీటి చెరువుల ఆధునీకరణ పనులపై ప్రత్తిపాటి దిశానిర్దేశం.**

**సైకిల్, వాకింగ్ ట్రాక్ ల ఏర్పాటుతో పాటు, చిన్నారుల క్రీడలు.. పెద్దల వ్యాయామ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి పెట్టండి.**

**పలు ప్రధాన చెరువుల్ని స్వయంగా పరిశీలించి, వాటి సుందరీకరణపై అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే.**





చిలకలూరిపేట , పెన్ పవర్, మే 15 : చిలకలూరిపేట : పట్టణంలోని చెరువుల ఆధునీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, ముఖ్యంగా మానుకొండవారిపాలెం రోడ్డులోని కోటమ్మ చెరువు, కెల్లంపల్లి చెరువుల్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, ప్రజల తాగునీటి అవసరాలతో పాటు. ఆరోగ్య, ఆహ్లాద కేంద్రాలుగా మార్చే చర్యలకు శ్రీకారం చుట్టాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. శుక్రవారం ఆయన పట్టణానికి చేరువలోని ప్రధాన చెరువుల్ని స్థానిక నాయకులతో కలిసి స్వయంగా పరిశీలించారు. అనంతరం వాటి అభివృద్ధిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రజల ఆరోగ్యం కోసమే.. చెరువుల ఆధునీకరణ

చెరువులంటే సహజంగా తాగునీటి నిల్వ కేంద్రాలుగానే చూస్తామని, వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, కట్టలపై వాకింగ్, సైకిల్ ట్రాక్ లు నిర్మించి, ఔషధ గుణాలు కలిగిన చెట్లు, పూల మొక్కలు నాటితే ప్రజలకు ఆరోగ్యంతో పాటు, ఆహ్లాదం కూడా అందించినట్లు అవుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వం పట్టణ ప్రజల ఆరోగ్యం కోసం గతంలో నగరవనాలు ఏర్పాటు చేస్తే, వైసీపీ ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. మహిళలు, చిన్నారులతో పాటు, వృద్ధుల ఆరోగ్య రక్షణ చర్యల్లో భాగంగానే పట్టణం చుట్టుపక్కల ఉన్న చెరువుల అభివృద్ధికి శ్రీకారం చుట్టామని ప్రత్తిపాటి చెప్పారు. చెరువుల యొక్క రెవెన్యూ రికార్డుల్ని క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్రంగా సర్వేచేసి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి మున్సిపల్, రెవెన్యూ అధికారుల్ని ఆదేశించారు. చెరువుల్లోని పూడిక, కంప తొలగించి కట్టలను బలోపేతం చేసి, నడక, సైకిల్ మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆధునీకరించిన చెరువుల రక్షణ బాధ్యతల్లో భాగంగా అవసరమైన ప్రత్యేక భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని, చెరువల సంరక్షణ బాధ్యతల్లో ప్రజల్ని కూడా భాగస్వాములను చేయాలని ప్రత్తిపాటి సూచించారు. సుందరీకరణ అనంతరం చెరువుల వద్ద ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేయడానికి వీల్లేదని, ప్రత్యేక డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. భవిష్యత్ లో బోటింగ్, ఓపెన్ జిమ్, లైబ్రరీ వంటి ఇతర సౌకర్యాల కల్పన అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. చెరువుల్ని పరిశీలించిన ప్రత్తిపాటి వెంట నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, కళ్ళి వీరారెడ్డి, మున్సిపల్ డిఇ అబ్దుల్ రహీమ్, ప్రజారోగ్యశాఖ ఏ.ఈ, జోనల్ ఆఫీసర్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడిలో అడుగు.. జీవితానికి వెలుగు

## జిల్లాలో ఉత్సాహంగా బడి పిలుస్తోంది కార్యక్రమం.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..



విజయవాడ, పెన్ పవర్, మే, 15, ప్రతి చిన్నారి విద్యాభ్యాసం ద్వారా ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని, పిల్లలందరూ తప్పనిసరిగా బడిలో చేరేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి జి.కొండూరు మండలం, కుంటముక్కల గ్రామంలో జరిగిన బడి పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. బడిలో చేరిన చిన్నారులతో ముచ్చటించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీయూపీ, జెడ్పీ ఉన్నతపాఠశాలలను సందర్శించి.. పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని ఉత్సాహవంతంగా నిర్వహిస్తున్నామని.. పాఠశాల వయసు పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, డిజిటల్ విద్యా సదుపాయాలు, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు వంటి సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని ఉన్నతంగా ఎదిగేలా ప్రోత్సహించేందుకు అవగాహన ర్యాలీలు, ఇంటింటి ప్రచారం ద్వారా తల్లిదండ్రుల్లో విద్యపట్ల చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో విద్యా నాణ్యతకు ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాలు నిదర్శనమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్.రమేష్ బాబు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు...

# రుద్రవరం పెద్ద చెరువులో ముమ్మరంగా పునరుద్ధరణ పనులు..



విజయవాడ, పెన్ పవర్, మే, 15, ముందస్తు కార్యాచరణే అభివృద్ధికి పునాది.. నేటి జాగ్రత్త.. రేపటి సురక్షిత భవిష్యత్! అందుకే దార్శనిక ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జలధార.. జలహారతి కార్యక్రమం ఎన్‌టీఆర్ జిల్లాలో విజయవంతంగా ముందుకెళ్తోంది. నేటి నీటి సంరక్షణ చర్యలు.. భవిష్యత్తులో సిరిసంపదలకు నెలవులనే దాన్ని నిజం చేసేలా రెడ్డిగూడెం మండలం, రుద్రవరం గ్రామంలోని పెద్ద చెరువు పునరుద్ధరణ పనులు జోరుగా సాగుతున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో చేపట్టిన ఈ పనులపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

నీటి నిల్వ సామర్థ్యం పెంపు.

పెద్ద చెరువులో మట్టిని తొలగించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, కాల్వల శుభ్రపరిచే పనులు, బండబయళ్లు బలోపేతం చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ పనుల ద్వారా వర్షాకాలంలో అధికంగా నీటిని నిల్వ ఉంచే అవకాశం కలుగుతుంది. ఈ చెరువుకు సంబంధించి రూ. 9,61,206 వ్యయ అంచనాలతో నీటి సంరక్షణ చర్యలు జరుగుతున్నాయి. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన రుద్రవరం రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, మరింత సాగుకు ఊతమిచ్చేలా ఈ చర్యలు అక్కరకొస్తాయి.ముంపును తొలగించి మురిపించి.

ఇప్పటివరకు పేరుకు పెద్ద చెరువే కానీ.. పూడికతో పాటు గట్టు బలహీనత వల్ల ఇబ్బందులు తలెత్తేవి. వర్షాకాలంలో కొద్దిపాటి నీటికే చెరువు నిండి పొంగిపొర్లి ముంపు పరిస్థితి తలెత్తేది. ఈ నేపథ్యంలో ఈ చెరువుకు కొత్త జీవం పోసేందుకు జలధార-జలహారతి కార్యక్రమం కింద శ్రీకారం చుట్టారు. పూడిక తీత వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగేలా చేస్తున్నారు. అదేవిధంగా బలహీనంగా ఉన్న గట్లను పటిష్టం చేయడం వల్ల గతంకంటే మిన్నగా వచ్చే వర్షాకాలంలో ఈ చెరువుకు కొత్త కళ రానుందని గ్రామస్తులు చెబుతున్నారు. రుద్రవరంలో దాదాపు 540 రైతు కుటుంబాలు ఉన్నాయి. వరితో పాటు పత్తి, మొక్కజొన్న, మామిడి వంటి పంటలను సాగుచేస్తున్నారు. ప్రధానంగా ఎన్ఎస్‌పీ కెనాల్‌ను సద్వినియోగం చేసుకుంటూ పంటలు సాగుచేస్తున్నారు. ఇప్పుడు ఇలాంటి చెరువులకు కొత్త జీవం రావడం వల్ల సాగుకు మరింత ఊతం దొరుకుతుంది. పాడిపంటలతో పాటు పశుపోషణకు అక్కరకొస్తుంది...

# అంగన్వాడీ కార్యకర్తలే ప్రభుత్వ పథకాల అసలైన బలస్తంభాలు..

## శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి..





విజయవాడ, పెన్ పవర్, మే, 15, ఆంధ్రలో చిన్నారుల చదువులు (అచ్చ) ప్రాజెక్టుతో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యా విప్లవానికి నాంది పలుకుతుందని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి తెలిపారు. స్థానిక ఇరిగేషన్ కాంపౌండ్ కార్యాలయంలోని ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ లో అచ్చ (ఆంధ్రాలో చిన్నారుల చదువులు) ప్రాజెక్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి లాంఛనంగా పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి మాట్లాడుతూ... అంగన్వాడీ కార్యకర్తల సేవలను అభినందిస్తూ, వారి సవాళ్లను, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. రాష్ట్రంలో ఏ పథకం అమలు కావాలన్నా, చిట్టచివరి లబ్ధిదారునికి చేరడంలో అంగన్వాడీ కార్యకర్తలే ప్రధాన భూమిక పోషిస్తారని ఆమె కొనియాడారు. ఒక రోజు అంగన్వాడీ కార్యకర్తగా నేను అని చెపుతూ... సెక్రటరీ హోదాను పక్కన పెట్టి, ఒక రోజు అంగన్వాడీ కార్యకర్త ఎదుర్కొనే రోజువారీ కష్టాలను (పిల్లలను తీసుకురావడం, వంట చేయడం, డేటా అప్‌లోడ్ చేయడం, తల్లిదండ్రులను ఒప్పించడం) ఆమె కళ్ళకు కట్టినట్లు వివరించారు. మారుతున్న సామాజిక దృక్పథం... గతంలో ఆసుపత్రి ప్రసవాల పట్ల ఉన్న భయాందోళనలు ఇప్పుడు పోయి, నూరు శాతం (100%) ఆసుపత్రి ప్రసవాలు జరుగుతున్నాయని, అదే విధంగా అంగన్వాడీ ల పట్ల కూడా నమ్మకం పెరగాలని ఆకాంక్షించారు. అంగన్వాడీ సెంటర్లో అక్కడక్కడా మౌలిక సదుపాయాల కొరత (టాయిలెట్లు, తాగునీరు) ఉన్నప్పటికీ మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. సుమారు 11-12 లక్షల మంది పిల్లలు రావాల్సి ఉండగా, ప్రస్తుతం 8-8.5 లక్షల మందే అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్నారని, ఈ సంఖ్య క్రమేపీ పెరగాలని పేర్కొన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు (సృజన ఫౌండేషన్, క్రిప్స్ ఫౌండేషన్) విడివిడిగా కాకుండా, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఒకే రకమైన శిక్షణను (యూనిఫామిటీ ) అందించాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల ఎదుగుదలలో భాగస్వాములు కావాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ పిల్లలతో సమయం గడపాలని, అది వారి బాధ్యత అని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ వంటి చర్యల ద్వారా అంగన్వాడీ ల పనిభారం తగ్గుతుందని, హెల్పర్లను కూడా విద్యాబోధనలో భాగస్వాములను చేయాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు కేవలం ఐసీడీఎస్ కే పరిమితం కాకుండా ఆశా, ఏఎన్ఎం, గ్రామ సర్పంచ్‌లతో కలిసి పనిచేసి బెస్ట్ అంగన్వాడీగా నిలవాలని ముఖ్య కార్యదర్శి ఏ. సూర్యకుమారి పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ....అంగన్వాడీ చిన్నారుల కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని రెండు ఆస్పిరేషన్ బ్లాక్స్ (పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం) మినహాయించి, మిగతా చోట్ల అంగన్వాడీల పనితీరులో గణనీయమైన మార్పు కనిపిస్తోందని చెప్పారు. నీతి ఆయోగ్ సహకారంతో వెనుకబడిన బ్లాక్స్‌లో కూడా అభివృద్ధి సాధిస్తామని, చిన్నారులు మంచి పౌరులుగా ఎదిగేలా తమ టీం మొత్తం కృషి చేస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుకు సహకరిస్తున్న గేట్స్ ఫౌండేషన్, సుజన ఫౌండేషన్ మరియు ఇతర భాగస్వాములకు జిల్లా కలెక్టర్ డా లక్షిశా కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎమ్. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 55,746 అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం, ముందస్తు బాల్య విద్య వంటి సేవలు అందుతున్నాయన్నారు. 1975 లో ఐసిడిఎస్

ప్రారంభమైనప్పుడు కేవలం పోషకాహారం అందించడమే లక్ష్యంగా ఉండేదని, ముఖ్యంగా రక్తహీనత ఉన్న మహిళలకు, పోషకాహార లోపం ఉన్న పిల్లలకు ప్రాధాన్యత ఇచ్చేవారన్నారు. చిన్నారుల్లో 6 ఏళ్ల లోపు 85% మెదడు అభివృద్ధి చెందుతుందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. అందుకే శారీరక,మానసిక ఎదుగుదలకు ఈ వయస్సు చాలా కీలకమని ప్రభుత్వం గుర్తించిందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అంగన్వాడీల ద్వారా అర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఈసీసీఏస్ ) ను బలోపేతం చేస్తున్నామన్నారు.'అచ్చ' (ఆంధ్రాలో చిన్నారుల చదువు) ప్రాజెక్ట్ ఇది కేవలం ఒక ప్రోగ్రామ్ మాత్రమే కాదని, ఒక మార్పుకు నాంది (ట్రాన్స్ఫర్మేటివ్ ఇన్షియేటివ్ ) అని అన్నారు. అంగన్వాడీల్లో విద్య నాణ్యతను పెంచడం, కార్యకర్తల సామర్థ్యాన్ని పెంపొందించడం ఆటపాటల ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి కలిగించేలా ఈ ప్రాజెక్ట్ రూపొందించబడిందన్నారు. కుప్పంలో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఆర్థికంగా, సాంకేతికంగా సహకరిస్తున్న అన్ని సంస్థలకు, ప్రతినిధులకు డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

క్రిప్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి మాజీ ఐఏఎస్ అధికారి రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. క్రిప్స్ ఫౌండేషన్ ద్వారా దేశంలో 14 రాష్ట్రాల్లో విద్యా సంబంధ కార్యక్రమాల్లో పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కూడా అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రీప్రైమరీ లెవల్ విద్యార్థులకు సంబంధించి సహకారం అందిస్తున్నామన్నారు.

ముందుగా అచ్చ ప్రాజెక్ట్ కు సంబంధించిన లోగో, బ్రోచర్స్ ను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో ఐసీడీఎస్ జాయింట్ డైరెక్టర్ కె. ప్రవీణ, ఆర్జేడీ పి.సుజాత రాణి, ఏడీ స్వరాజ్య లక్ష్మి, ఐసీడీఎస్ డైరెక్టరేట్ కు చెందిన ఉదయలక్ష్మి, రాజా రాణి, ఎన్టీఆర్ జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రుక్సానా భేగం, నోడల్ ఆఫీసర్ సీహెచ్. సాయి గీత, క్రిప్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కే. సంధ్యా రాణి, సుజనా ఫౌండేషన్ కు చెందిన శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన సీడీపీవోలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, వివిధ ఎన్జీవో సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు...

# అగ్రహారం భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం : ప్రత్తిపాటి

ఎండుగుంపాలెం రైతులకు ప్రత్తిపాటి హామీ.
గత పాలకుల దురాలోచనలు, దుర్మార్గాల వల్లే నేడు రైతులకు భూ కష్టాలు.
జగన్ అత్యాశవల్లే గ్రామాల్లో భూ సమస్యలు.
రాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.
ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించిన ఎమ్మెల్యే.



చిలకలూరిపేట , పెన్ పవర్, మే 15 : చిలకలూరిపేట : దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న అగ్రహారం భూముల సమస్యను పరిష్కరించి, వాటిని సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాలకు న్యాయం చేస్తామని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రహారం భూముల సాగుదారులు తన దృష్టికి తీసుకొచ్చిన భూ సమస్యలపై ఆయన రెవెన్యూ అధికారులతో మాట్లాడారు.. రైతుల సమక్షంలోనే ఆర్డీవో, తహసీల్దార్ లకు పలు సూచనలు చేసిన ప్రత్తిపాటి.. సమస్య శాశ్వత పరిష్కారంపై వెంటనే దృష్టి సారించాలని ఆదేశించారు. సాగుదారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకొని, వారి హక్కులకు భంగం కలగకుండా సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

సమస్యలు పరిష్కారమవుతున్నందునే ప్రభుత్వంపై ప్రజా విశ్వాసం పెరుగుతోంది

గతంలో 2014-19 మధ్యలోనే నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గాల్లోని అగ్రహారం భూముల సమస్యల్ని చాలావరకు పరిష్కరించామని, అక్కడక్కడ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన వాటిపై ఇప్పుడు మరలా దృష్టి పెట్టామని ప్రత్తిపాటి చెప్పారు. ఎండుగుంపాలెం గ్రామ రైతులు నేడు ఈ సమస్యను తన దృష్టికి తీసుకొచ్చారని, వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించినట్టు తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారం అవుతున్నందునే కూటమిప్రభుత్వంపై ప్రజల్లో నానాటికీ విశ్వాసం పెరుగుతోందన్నారు. అన్నీ సమస్యలు రాత్రికిరాత్రే పరిష్కారం కావని, వాటి తీవ్రత.. అడ్డంకులను బట్టి కొంత సమయం పడుతుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.


గత పాలకుల దుర్మార్గాలు, దురాలోచనలే వారిని ఓడించాయి

గత పాలకులు దుర్మార్గాలు, దురాలోచనలే వారికి చేటు చేశాయని, ప్రజలకు వారసత్వంగా, స్వార్జితంగా వచ్చిన భూముల్ని లాగేసుకునే కుట్రలకు తెరలేపినందునే జగన్ ను, ఆయన పార్టీని గత ఎన్నికల్లో చిత్తుగా ఓడించారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. జగన్ అత్యాశకు పోయినందునే ఎప్పటికీ పరిష్కారం కాని విధంగా గ్రామాల్లో భూ సమస్యలు జఠిలంగా మారాయని, ప్రజల్లో కొట్లాటలు, ఆందోళనలకు ఆజ్యం పోశాయని ప్రత్తిపాటి తెలిపారు.

వైసీపీ సృష్టించిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

వైసీపీ ప్రభుత్వం సృష్టించిన భూ సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, కొంత సమయం తీసుకున్నా.. భవిష్యత్ లో ఎక్కడా, ఎలాంటి సమస్యలు పునరావృతం కాకుండా, అన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి ఇప్పటికే రెవెన్యూ యంత్రాగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. సమయం వచ్చినప్పుడల్లా భూ సమస్యల పరిష్కారంలో పురోగతి, అధికారుల పనితీరుపై సీఎం సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, జాలాది సుబ్బారావు, బేరింగ్ మౌలాలి, షేక్ మస్తాన్ వలి, మున్సిపల్ డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారులను, జంక్షన్లు, డివైడర్లు అభివృద్ధి చేయుటకు ప్రత్యేక చర్యలు... నగర కమిషనర్ కె.మయూర్.



గుంటూరు, పెన్ పవర్, మే, 15, శుక్రవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్లో ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ (ఏపియుఐఎయంయల్) ప్రతినిధులతో నగరంలోని ప్రధాన రహదారులు, జన్క్షన్లు అభివృద్ధి పై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా కాకాని రోడ్డు వై జంక్షన్ వరకు రోడ్డు అభివృద్ధికి, గ్రీనరి అభివృద్ధికి ఏపియుఐఎయంయల్ ప్రతినిధులు తయారు చేసిన డి.పి.ఆర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని రోడ్లు, జంక్షన్లు, సెంట్రల్ డివైడర్లు మరియు అవేన్యు ప్లాంటేషన్ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నగరంలో కాకాని రోడ్డు తో పాటు ఇంకా చుట్టుగుంట వద్ద గల వి.ఐ.పి రోడ్డు, ఆర్.టి.సి బస్టాండ్ వద్ద గల యన్.టి.ఆర్ బొమ్మ దగ్గర నుండి కంకర గుంట బ్రిడ్జ్ వరకు, లక్ష్మీపురం, విద్యానగర్ రోడ్డులలో కూడా రోడ్లు, జంక్షన్లు, సెంట్రల్ డివైడర్లు, రోడ్ మార్జిన్లలో ప్లాంటేషన్ పనులను అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. సదరు ప్రతిపాదనల్లో రోడ్లు, జంక్షన్లు, డివైడర్ల అభివృద్ధి ఆధునాతన హంగులతో ఎంతో ఆకర్షణీయంగా మరియు ప్రణాళికాబద్ధంగా ఉండాలని, ముఖ్యంగా ఎవెన్యు ప్లాంటేషన్ తప్పకుండా ఉండాలని ఏపియుఐఎయంయల్ ప్రతినిధులను ఆదేశించారు. అలాగే సదరు ప్రతిపాదనలను త్వరితగతిన పూర్తి చేసి తీసుకువచ్చినట్లయితే మార్పులు చేర్పులు ఏమైనా ఉంటె మార్పులు చేసి, జిల్లా కలెక్టర్ వారి ఆమోదంతో తుది ప్రతిపాదనలను ఆమోదిస్తామని తెలిపారు. సమావేశంలో ఏపియుఐఎయంయల్ ప్రతినిధులు శ్రీ కమల్, ఇర్ఫాన్ తదితరలు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ ధరలను రద్దు చేయాలంటూ ... సిపిఎం వినూత్న నిరసన



విజయవాడ : పెన్ పవర్, మే, 15 పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను రద్దు చేయాలని, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గేంత వరకు దేశమంతా సిపిఎం పోరాటం కొనసాగిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీ నాథ్ అన్నారు. శుక్రవారం విజయవాడ కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న పెట్రోల్ బంకు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పెట్రోల్ బంకు వద్ద పెద్దఎత్తున ప్రజలతో కలిసి నినాదాలతో నిరసన తెలుపుతూ రిక్షా బండికి మోటార్ సైకిల్ ను కట్టి లాగుతూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీ నాథ్ మాట్లాడుతూ .... కేంద్ర ఎన్డిఎ ప్రభుత్వం పెట్రోల్ పై 3.30పై, డీజిల్ పై 3.14పై పెంచిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్ లీటరు 112.50పై, డీజిల్ రూ.101 చేరిందని తెలిపారు. దీనివలన దేశంలో ఉన్న నిత్యావసర సరుకుల ధరలు అన్ని పెరిగిపోతాయన్నారు. రైతాంగం దెబ్బతింటుందని, రవాణా రంగం కుదేలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిన్నటి వరకు ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముందు ఒక్క నయాపైసా పెట్రోల్, డీజిల్ పై పెంచబోమని మోడీ, బీజేపీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినం పురస్కరించుకొని 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



చిలకలూరిపేట,పెన్ పవర్, మే 15 : చిలకలూరిపేట: స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 29వ తేదీ శుక్రవారం పట్టణంలో 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ నేతృత్వంలో, ప్రముఖ శంకర్ కంటి వైద్యశాల సహకారంతో ఈ శిబిరం జరగనుంది. ఈ మేరకు సీఆర్ కాలనీ పార్క్ అసోసియేషన్ సభ్యులు వివరాలను వెల్లడిస్తూ, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెరవల్లి రాఘవరావు, అధ్యక్షులు గుడిపల్లి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి ఆరెకట్ల కోటి సుబ్బారావు మాట్లాడుతూ గత 42 శిబిరాల మాదిరిగానే ఈసారి కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గతంలో కేవలం కంటి శుక్లాల ఆపరేషన్లకే పరిమితం కాకుండా, ఈసారి వైద్య సేవలను మరింత విస్తరించినట్లు పేర్కొన్నారు.ప్రజాసేవే లక్ష్యంగా ప్రత్తిపాటి పుల్లారావు చేస్తున్న కృషిని కొనియాడుతూ, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్ కాలనీ పార్క్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు సేవాకర్తలు పాల్గొన్నారు.

# బడి పిలుస్తోంది విద్యా వెలుగుల చైతన్య రథయాత్ర..




విజయవాడ, పెన్ పవర్, మే, 15, బడి పిలుస్తోంది'' కార్యక్రమంలో భాగంగా విజయవాడ నియోజకవర్గంలో చైతన్య విద్యా రథయాత్రను ఘనంగా పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రభుత్వ విద్యపై అవగాహన పెంపొందించి, ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో ప్రవేశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ యాత్ర చేపట్టబడింది. ఉదయం 8 గంటలకు జీఎస్ఆర్ హైస్కూల్ నుంచి ప్రారంభమైన ఈ రథయాత్ర విద్యాధరపురం, కుమ్మరిపాలెం సెంటర్, డీఎస్ఎం హై స్కూల్, భవానిపురం, ఎస్ ఎం ఏకే హైస్కూల్, స్వాతి సెంటర్, ఊర్మిళా నగర్, చిట్టినగర్, మిల్క్ ప్రాజెక్ట్, కేఎల్ రావు నగర్, అన్నపూర్ణాదేవి పాఠశాల, కొత్తపేట ఎస్కేపీవీ హిందూ పాఠశాల, ఎంఏఎంసీ పాఠశాల మీదుగా గాంధీజీ పాఠశాల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పొందడం విశేషంగా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన ఉచిత విద్య, ఆధునిక సౌకర్యాలు, మౌలిక వసతులు, విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు తెలియజేయడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ చైతన్య యాత్రలో విజయవాడ వెస్ట్ మండలంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్లు, సమగ్ర శిక్ష సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# గురువుల...? మార్కెట్ ప్రతినిధుల...? ఫౌండర్ / చైర్మన్ - అక్షిత ఫౌండేషన్ సన్నీ కుమార్ రాపాక..



గుంటూరు, పెన్ పవర్, మే, 15, పాఠశాలల ఉపాధ్యాయులను అడ్మిషన్ల కోసం ఇంటింటికి తిరిగే పరిస్థితి కల్పించడం చాలా బాధాకరం. విద్యాబోధన చేయాల్సిన గురువులను మార్కెటింగ్ ప్రతినిధుల్లా ఉపయోగించడం విద్యా వ్యవస్థ గౌరవాన్ని తగ్గించే చర్య.లి ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం. కానీ ప్రస్తుతం వారికి బోధనకు సంబంధం లేని పనులు అప్పగించడం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. అడ్మిషన్ల కోసం ఇంటింటికి తిరగమని ఒత్తిడి చేయడం ద్వారా గురువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు.లి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గురువుల గౌరవాన్ని నేడు కొన్ని యాజమాన్యాలు, అధికారులు కాలరాస్తున్నారు. క్లాస్‌రూమ్‌లో ఉండి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు ఇప్పుడు అడ్మిషన్ల కోసం వీధుల్లో తిరగాల్సిన పరిస్థితి రావడం విద్యా వ్యవస్థ పతనానికి నిదర్శనం. విద్యను వ్యాపారంగా మార్చి, అడ్మిషన్ల కోసం గురువులపై ఒత్తిడి తీసుకురావడం సిగ్గుచేటు.లి ఇది కేవలం ఉపాధ్యాయుల అవమానం మాత్రమే కాదు, మొత్తం విద్యా వ్యవస్థకు మచ్చ. గురువుల గౌరవాన్ని కాపాడాలి...విద్యను వ్యాపారంగా మార్చడం ఆపాలి...ఉపాధ్యాయులను అడ్మిషన్ ఏజెంట్లలా ఉపయోగించడం వెంటనే నిలిపివేయాలి.. దయచేసి తల్లి తండ్రులు గురువులను ఏజెంట్లుగా మార్చే స్కూళ్ళలో తమ పిల్లలను చేర్పించవద్దని మనవి....

# భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో డప్పు కళాకారుల తో భారీ ప్రదర్శన...




గుంటూరు, పెన్ పవర్, మే, 15, ఈ నెల 17 న డాక్టర్ బాబాసాహెబ్ 135 జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా విజయవాడలో ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో పదివేల మంది డప్పు కళాకారుల తో భారీ ప్రదర్శన జరుగును. ఈ కార్యక్రమానికి సంబంధించి ముఖ్యఅతిథిగా కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్ర కుమార్ , రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వి న్ మాధవ్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పత్రిక విలేకరుల సమావేశం గుంటూరు అరండల్ పేట లోని యోగిభవన్లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గుంటూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చెరుకు తిరుపతిరావు హాజరైనారు. వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని మండలాలలోని డప్పు కళాకారుల బృందాలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా ఇన్చార్జి శాంత కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ 135 వ జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ గారు ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు, కోలాటం మరియు భజన కార్యక్రమాలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించామని అన్నారు, అలాగే ఈ నెల 17న విజయవాడలో జరిగే డప్పు కళాకారుల భారీ ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పత్రికా విలేకరుల కార్యక్రమానికి గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ దారా అంబేద్కర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోక్ష ఉపాధ్యక్షులు కంతేటి బ్రహ్మయ్య, కోస్తా ఆంధ్ర ఇంచార్జ్ మేకల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు, ఏసుబాబు, గట్టుపల్లి అబ్రహం, జిల్లా కార్యదర్శి మహా లక్ష్మయ్య, సోషల్ మీడియా కన్వీనర్ పెరికల ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు

# నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో వ్యక్తి హత్య -- నిందితుడు అదుపులో తీసుకున్న పోలీసులు



నరసరావుపేట, పెన్ పవర్ మే 15: పల్నాడు జిల్లా నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం అర్ధరాత్రి జరిగిన ఘోర ఘటనలో ఒక వ్యక్తి హత్యకు గురయ్యాడు. మృతుడు నాగిరెడ్డి (40)గా గుర్తించగా, అతన్ని తోటి స్నేహితుడు వెంకటేశ్వర్లు (58) దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు నాగిరెడ్డి నూజెండ్ల మండలం దాట్లవారిపాలెం గ్రామానికి చెందినవాడు. నిందితుడు వెంకటేశ్వర్లు మాచవరం మండలం చెన్నాయపాలెం గ్రామానికి చెందినవాడని పోలీసులు వెల్లడించారు. పోలీసుల సమాచారం ప్రకారం, ఈ ఇద్దరూ గత కొన్నేళ్లుగా నరసరావుపేటలో సాధువులుగా తిరుగుతూ భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు గుర్తించారు. ఘటన జరిగిన సమయంలో మద్యం మత్తులో వివాదం తలెత్తి, అది హత్యకు దారితీసినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. హత్య అనంతరం మృతదేహాన్ని నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. నిందితుడు వెంకటేశ్వర్లును నరసరావుపేట వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు ఘన సత్కారం

**550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ**

**విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత**

**నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కార్యాలయం నుంచి భారీ ర్యాలీ**

**వేలాదిగా పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు**








నరసరావుపేట, పెన్ పవర్ మే 15: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఘనంగా అభినందన సభ నిర్వహించారు. 2025–26 విద్యాసంవత్సర పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 550కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించి ప్రోత్సహించారు.

శుక్రవారం ఉదయం నరసరావుపేటలోని గుంటూరు రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల విజయాలను ప్రశంసిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ నగర ప్రధాన వీధుల మీదుగా కొనసాగింది. అనంతరం సత్తెనపల్లి రోడ్డులోని రంగా బొమ్మ సమీపంలో ఉన్న విజయకుమార్–లక్ష్మీదేవి కళ్యాణ మండపంలో అభినందన సభ ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వేదికపైకి ఆహ్వానించి అభినందించారు. ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అలాగే మెరుగైన ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులను సైతం సన్మానించారు.ఈ సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోరని నిరూపించారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థుల్లో పోటీ తత్వం పెరుగుతుందని తెలిపారు. విద్యా విధానంలో వచ్చిన మార్పులతో ప్రస్తుతం విద్యార్థులు తక్కువ సమయంలోనే విస్తృతమైన సిలబస్‌ను అధ్యయనం చేస్తున్నారని అన్నారు. తమ కాలంలో ఒక పాఠ్యపుస్తకం పూర్తిచేయడానికి సంవత్సరం పట్టేదని, ఇప్పుడు విద్యార్థులు వారాల్లోనే పూర్తి చేస్తున్నారని పేర్కొన్నారు. అయితే స్టడీ మెటీరియల్‌పై మాత్రమే ఆధారపడకుండా పాఠ్యపుస్తకాలను కూడా సమానంగా అధ్యయనం చేయాలని సూచించారు.గ్రామీణ రైతు కుటుంబాల నుంచి వచ్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ప్రత్యేకమైన పట్టుదల ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని అన్నారు ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు.

"తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు తెలివితక్కువవారు కారు. పరీక్షల సమయంలో భయం, ఒత్తిడి వంటి కారణాలతో కొందరు తమ ప్రతిభను పూర్తిగా చూపలేకపోతారు. భవిష్యత్తులో ఇదే విద్యార్థులు సివిల్స్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించగలరు" అని ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం కూడా ఉపాధ్యాయులు ఎంతో అంకితభావంతో పనిచేస్తూ ప్రతి విద్యార్థి ఉన్నత మార్కులు సాధించాలని కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు కఠినంగా ఉన్నప్పటికీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. నాలుగు వందల యాభై మార్కులు దాటినా ప్రతి విద్యార్థి విజేతే నని అన్నారు. విద్యార్థులు నిరుత్సాహపడకుండా మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలను బట్టీ పట్టి చదవకుండా సిలబస్ ని అర్థం చేసుకుని విద్యను అభ్యసించాలని అన్నారు. విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం కీలకమని అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గం లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలలో 550 మార్కులుకు పైగా సాధించిన విద్యార్థులు 83 మంది ఉన్నారని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఈ తరహా మార్కులు రావటం రాష్ట్ర ప్రభుత్వానికి గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, ఎస్ఎస్ఎన్ కళాశాల కమిటీ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్, విద్యావేత్త రాయల్ శ్రీనివాసరావు, విద్యాశాఖ అధికారులు, ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి -- సిపిఐ డిమాండ్

## కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై తీవ్ర ఆగ్రహం -- రాస్తారోకో నిరసన



నరసరావుపేట, పెన్ పవర్ మే15:: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం రాస్తారోకో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. నాయక్, (ఏఐవైఎఫ్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పెంచిన ఇంధన ధరలు పేద, మధ్యతరగతి ప్రజలు, రైతులు, కార్మికులపై తీవ్ర భారంగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడంపై వారు ప్రశ్నలు లేవనెత్తారు. ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వచ్చినప్పటికీ పేదలపై భారాలు మోపడం అన్యాయమని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థిక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అదాని, అంబానీ వంటి పెద్ద కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ, సాధారణ ప్రజలపై భారం మోపడం సరైంది కాదని విమర్శించారు. ప్రజలు ఈ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, (ఏఐఎస్ఎఫ్) నాయకుడు మేకపోతుల నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు బి. రాంబాబు నాయక్, సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ సైదా, మండల కార్యదర్శి కొయ్య శీను, (ఏఐటీయూసీ) నాయకులు సిహెచ్ నాగేశ్వరరావు, గిరిజన నాయకులు కుంభ నాగేశ్వరరావు, జానీ, దత్తు, సుబ్బారావు, దుర్గి బ్రహ్మయ్య, బ్రహ్మారయ్యతో పాటు రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కావూరు వద్ద పొగాకు లారీ బోల్తా: తప్పిన పెను ప్రమాదం



చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, మే 15 : చిలకలూరిపేట : ప్రకాశం జిల్లా టంగుటూరు నుండి పొగాకు లోడుతో నరసరావుపేట వెళు_న్న ఒక లారీ, చిలకలూరిపేట మండలం కావూరు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కకు బోల్తా పడింది. ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని లారీ డ్రైవర్ ఆవేదన వ్యక్తం చేశాడు. అదృష్టవశాత్తూ లారీలోని వారికి కానీ, ఇతర ప్రయాణికులకు కానీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవం సందర్భంగా 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



చిలకలూరిపేట , పెన్ పవర్, మే 15 : చిలకలూరిపేట : స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 29వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య నిపుణులు పిలుపునిచ్చారు. చిలకలూరిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ టి. శ్రీనివాసరావు -- ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ టి. అమృతవల్లి -- ఆర్ఎంఓ, డాక్టర్ సంజుష -- ఈఎన్‌టి సర్జన్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర్ కంటి వైద్యశాల సహకారంతో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కంటి శుక్లాల సమస్యలకు మాత్రమే పరిమితమైన సేవలను ఈసారి మరింత విస్తృత స్థాయిలో అందిస్తున్నామని వెల్లడించారు. రెటీనా సంబంధిత వ్యాధులు, రెటీనా డిటాచ్మెంట్‌తో పాటు కంటికి సంబంధించిన పలు క్లిష్ట సమస్యలకు సైతం నిపుణులైన వైద్యులచే ఉచితంగా చికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు. సాధారణంగా లక్ష రూపాయలకు పైగా ఖర్చయ్యే అత్యాధునిక వైద్య చికిత్సలను పూర్తిగా ఉచితంగా అందించడం ఈ శిబిరం ప్రత్యేకత అని తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. ప్రజాసేవలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అందిస్తున్న సేవలు అభినందనీయమని వైద్యులు కొనియాడుతూ, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ మేరీ సుజాత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి కే. సంతోష్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ



నరసరావుపేట, పెన్ పవర్ మే 15: నరసరావుపేట పల్నాడు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కే. సంతోష్‌ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో నూతన అధికారిని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ చల్లగుండ్ల సతీష్ మాదిగ కూడా హాజరై నూతన అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని ఎస్సీ విద్యార్థుల వసతి గృహాల హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలని, దళిత వర్గాల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని నూతన అధికారి సంతోష్‌ను కోరారు. జిల్లాలో ఎస్సీల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని, విద్యా, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ అధికారులు నిరంతరం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మార్పీఎస్ తరపున జిల్లా సంక్షేమ అధికారులకు ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని అడపా మోహన్ మాదిగ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పేటలో మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

## సీఐ పి. రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం






చిలకలూరిపేట , పెన్ పవర్, మే 15 : చిలకలూరిపేట : మహిళల భద్రత, వారిపై జరుగుతున్న నేరాల నివారణ మరియు మత్తుపదార్థాల డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా పట్టణ పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని నెహ్రూ నగర్‌లో మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిలకలూరిపేట సీఐ పి. రమేష్ మహిళా భద్రత, సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం తేవడమే ధ్యేయంగా ప్రసంగించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులు , వాటి నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలనే అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా మాయమాటలతో బురిడీ కొట్టించే సైబర్ నేరగాళ్ల పట్ల, సమాజాన్ని పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారి పట్ల మహిళలు, యువత ఎంత అప్రమత్తంగా ఉండాలో సీఐ రమేష్ పూసగుచ్చినట్లు వివరించారు. ఏదైనా సమస్య వస్తే భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని, చట్టాలు ఎల్లప్పుడూ మహిళల రక్షణకే ఉంటాయని ఆయన వారికి ధైర్యం చెప్పారు. నేర రహిత సమాజ స్థాపనలో మహిళల పాత్ర కీలకమని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.ఈ అవగాహన సదస్సులో చిలకలూరిపేట టౌన్ ఎస్ఐ చెన్నకేశవులు , స్థానిక పోలీస్ సిబ్బంది మరియు నెహ్రూ నగర్ ప్రాంతానికి చెందిన మహిళలు సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు 16 ఫిర్యాదులు స్వీకరణ



నరసరావుపేట, పెన్ పవర్ మే 15: నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం తన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలనాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ జాన్ సైదా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 16 అర్జీలు అందాయి. అందిన ఫిర్యాదుల్లో అధికంగా పెన్షన్‌కు సంబంధించినవి ఉండగా, గృహ నిర్మాణానికి సంబంధించిన సమస్యలు, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్) కోసం దరఖాస్తులు కూడా ఉన్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ ప్రజా వేదిక ద్వారా వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కారం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు వెనుక ఎంతో కృషి ఉంది : ప్రత్తిపాటి

మంత్రిగా ఉన్నందువల్లే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వేగంగా అనుమతులు, నిధులు సాధించగలిగాను.
ఇర్లపాడు కేంద్రీయ విద్యాలయానికి రూ.50లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించిన ప్రత్తిపాటి.
33, 29 వార్డుల్లో రూ.43.50 లక్షలతో నిర్మించే సీసీరోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.






చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, మే 15 : నాదెండ్ల : కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందని, ఆనాడు మంత్రిగా ఉన్నందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వేగంగా అనుమతులు, నిధులు మంజూరయ్యేలా చూసి, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థను నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నాదెండ్ల మండలం ఇర్లపాడులోని కేంద్రీయ విద్యాలయాన్ని అనుసంధానిస్తూ, స్థానిక ఆర్‌డబీ రహదారి వద్ద నుంచి రూ.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రత్తిపాటి శుక్రవారం ప్రారంభించిన అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. అంతకుముందు పట్టణంలోని 33వ వార్డులో రూ.35 లక్షలు, 29వ వార్డులో రూ.8.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు.

సంక్షేమంతో పాటు. అభివృద్ధిని సకాలంలో అందిస్తున్నాం...

సంక్షేమ పథకాలతో పాటు.... ప్రజలకు అవసరమైన అభివృద్ధిని సకాలంలో వారికి అందిస్తున్నామని, తాగునీరు, రోడ్లు, వీధిలైట్లు, పారిశుధ్యం వంటి కనీస వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పట్టణంతో పాటు, అన్ని గ్రామాల్లో ఎక్కడా రోడ్ల సమస్య లేకుండా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం తమకు అందించే మౌలిక వసతుల్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు.. వాటి నిర్వహణను ప్రజలు తమ బాధ్యతగా భావించాలని ప్రత్తిపాటి సూచించారు. ఇష్టానుసారం రోడ్లు, డ్రైనేజ్ లు పాడుచేసినా. తాగునీటి పైపులు.. విద్యుత్ స్తంభాలు, వీధిలైట్ల ధ్వంసం వల్ల అంతిమంగా నష్టపోయేది ప్రజలేనని ఆయన స్పష్టం చేశారు.

కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, షేక్ మస్తాన్ వలి, పూసల హరిబాబు, కుమీర్, కరీముల్లా, సతీష్, తోట బ్రహ్మస్వాములు, ముకిరి వీరంజీ, మాజీ సర్పంచి కోటేశ్వరమ్మ, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, లింగయ్య, హనుమంతరావు, ఉపేంద్ర, సిగయ్య, జయప్రసాద్, జనసేన నాయకులు రమణయ్య, కమ్మ శ్రీనివాసరావు, జ్యోతి, అంజిబాబు, టారిష్, అనిల్, కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్‌లో పండంటి ఆడబిడ్డ జననం



చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, మే 15 : చిలకలూరిపేట: అత్యవసర సమయంలో 108 సిబ్బంది చూపిన సమయస్ఫూర్తి ఒక నిండు ప్రాణానికి ఊపిరి పోయడమే కాకుండా, ఒక కుటుంబంలో తీపిని నింపింది. మండలం కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన అనూష (24)కు శుక్రవారం ఉదయం ప్రసవ వేదన మొదలవ్వడంతో, కుటుంబ సభ్యులు 06:07 గంటల ప్రాంతంలో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన చిలకలూరిపేట 108 వాహనం అక్కడికి చేరుకుని, బాధితురాలిని చికిత్స నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో గంగన్నపాలెం వద్ద నొప్పులు మరింత అధికమయ్యాయి. పరిస్థితిని గమనించిన ఈఎంటి యడ్ల శోభన్ బాబు వాహనాన్ని రోడ్డు పక్కకు నిలపాలని పైలట్ టి. శివనాగాంజనేయులుకు సూచించారు. అంబులెన్స్‌లోనే వైద్య సేవలు అందించి సుఖ ప్రసవం చేయడంతో అనూష పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని నిర్ధారించుకున్నాక, వారిని నరసరావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి అడ్మిట్ చేశారు. అనూషకు ఇది రెండో కాన్పు కాగా, మొదటి సంతానం మగబిడ్డ. ఇప్పుడు ఆడపిల్ల పుట్టడంతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. క్లిష్ట సమయంలో అండగా నిలిచిన అంబులెన్స్ సిబ్బందికి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా 108 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ రాజేంద్రప్రసాద్, విధి నిర్వహణలో ప్రతిభ చాటిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# టిడ్కో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయండి.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..



విజయవాడ, పెన్ పవర్, మే, 15, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం జక్కంపూడి టిడ్కో గృహ నిర్మాణ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న కార్మికుల సంఖ్య, నిర్మాణ పనుల పురోగతి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ సంస్థ ప్రతినిధులకు పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (డబ్ల్యూటీపీ) ప్రాంతాన్ని కూడా సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి జక్కంపూడి గృహ నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. జక్కంపూడిలో మొత్తం 6,576 గృహాల నిర్మాణం చేపట్టగా, 2026, మార్చి నెలలో 2,256 గృహాలను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. మిగిలిన 4,320 గృహాల నిర్మాణ పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, వీటిలో 3,000 గృహాలను జూన్ నెలలో లబ్ధిదారులకు అందజేయడానికి కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు. అలాగే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ట్రంక్ ఇన్‌ఫ్రా, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, గొల్లపూడి వద్ద నిర్మిస్తున్న ఇంటేక్ వెల్ పనుల పురోగతిని కూడా కలెక్టర్ లక్ష్మీశ సమీక్షించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో ఫీల్డ్ సిబ్బంది, ఏజెన్సీల సిబ్బంది పాల్గొన్నారు...

# 15 రోజుల లోపు అన్ని శాఖ ఇంజనీర్లు అప్రూవల్స్ ఇవ్వాలి




నరసరావుపేట పెన్ పవర్ మే 15: పల్నాడు జిల్లా రైల్వే లైను నిర్మించడానికి 15 రోజుల్లో అన్ని శాఖల ఇంజనీర్లు అప్రూవల్స్, అన్ని డి.పి. ఆర్. మూడు రెవెన్యూ డివిజన్ ల ఆర్. డి.వో లకు అందజేయలని వీరంతా ఫీల్డ్ కి వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను గుర్తించి, రైల్వే వారికి తగిన సహాయ సహకారా లను అందించాలని ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సింహ ఆదేశించారు. శుక్రవారం ఉదయం పల్నాడు కలెక్టరేట్ లోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో రైల్వే శాఖ గతి శక్తి డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ పి.వి. నాయుడు, రైల్వే కన్సల్టెన్సీ సయ్యద్ చాన్ బాషా, రెవెన్యూ, ఆర్.అండ్. బి, ఆర్.డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రైల్వే లైన్ సంబంధించి నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయులు కూడా హాజరయ్యారు ఆయన కొన్ని సూచనలు చేశారు. ఎంపీ చేసిన సూచనలను పాటించి దానికి తగిన విధంగా స్పందిస్తామని రైల్వే అధికారులు, జిల్లా అధికారులు స్పష్టం చేశారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంజనా సింహ మాట్లాడుతూ ఏదైనా రైల్వే లైన్ లో అలైన్మెంట్ లో ఏమైనా సమస్యలు ఉన్నా వెంటనే సంబంధిత ఆర్డీవోలు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లి రైల్వే వారికి తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా వచ్చే నాలుగు నెలల్లో డి.పి. ఆర్. లు అన్ని విధాలుగా పూర్తి చేసి అప్రూవల్స్ వచ్చే విధంగా రైల్వే శాఖ కు తెచ్చుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మూడు రెవెన్యూ డివిజన్ ఆర్డీవోలు, తహాశీల్దార్లు, ఆర్.అండ్.బి ఇంజనీర్లు, విద్యుత్ శాఖ ఇంజనీర్లు, జన వనరుల శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా గుంటూరు నగరంలో గోవధ జరగకుండా చర్యలు తీసుకోవాలి..నగర కమిషనర్ కె.మయూర్ అశోక్.



గుంటూరు, పెన్ పవర్, మే, 15, శుక్రవారం కమిషనర్ ఛాంబర్ లో ప్రజారోగ్య, ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.బక్రీద్ పండుగ సందర్భంగా గుంటూరు నగరంలో గోవధ జరగకుండా చర్యలు తీసుకోవాలి..నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ . ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అనధికార జంతు వధ నిషేదమని, బక్రీద్ సందర్భంగా మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టడం, త్రాగునీరు, షామియానా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే నగర పాలకసంస్థ ఏర్పాటు చేసే జంతు వధశాలను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. గోవధ నిరోధక చట్టం 1977 మరియు పశు సంరక్షణ చట్టం సెక్షన్ 05 ప్రకారం రాష్ట్రంలో మగ లేదా ఆడ అయినటువంటి ఆవు, దూడలను, చూడి పశువులను, 3 నెలల్లోపు దూడలు కల్గిన పశువులను ఎట్టి పరిస్థితిల్లోను వధించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే బక్రీద్ పండుగ నిర్వహణపై ముస్లిం, హిందూ మత పెద్దలు, గో సంరక్షణ సమితి సభ్యులు, పశు సంవర్ధక శాఖ, పోలీస్, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్నారు. అలాగే జిఎంసి పరిధిలో జిఎంసి ప్రజారోగ్య అధికారులు, ఇతర శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే స్వచ్ఛ సర్వేక్షన్ బృందాలు పర్యటిస్తున్నాయని, గుంటూరు నగరంలో కూడా త్వరలోనే పరిశీలనకు వస్తారని తెలిపారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ, తడిపొడి వ్యర్థాలను వేరు వేరుగా సేకరణ నూరు శాతం జరగాలని, పారిశుధ్య పనుల నిర్వహణ పిన్ పాయింట్ ప్రోగ్రాం మేరకు పక్కాగా జరగాలన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు కార్యదర్శులు తమ పరిధిలో రోడ్ల మీద చెత్త కుప్పలు లేకుండా, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేయకుండా, అంతర్గత డ్రైన్లలో పూడికను పూర్తి స్థాయిలో తొలగించుటకు ప్రత్యేక డ్రైవ్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఇళ్లల్లో హోం కంపోస్ట్ తయారీపై వార్డ్ సచివాలయాల వారీగా అవగాహన కల్గించాలన్నారు. రీ సైకిల్, రీయూజ్, రెడ్యూస్ (ఆర్‌ఆర్‌ఆర్) పై కూడా అవగాహన కలిగించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు నగరంలో పచ్చదనం పెంపు, జంక్షన్లను అభివృద్ధి చేయాలన్నారు. ఎస్టీపి, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణలో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. నగరంలో ప్రధాన రహదారుల్లో వాల్ పెయింట్స్ చేయించాలన్నారు. గుంటూరు నగరాన్నిపోస్టర్ ఫ్రీ సిటీగా ప్రకటించామని, అనధికార బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఫుట్ పాత్ లు, డ్రైన్లు, రోడ్ల ఆక్రమణలు జరగకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ (ఇంచార్జ్) జి.సాంబశివరావు, డిప్యూటి కమిషనర్ సి.హెచ్ శ్రీనివాస్, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, ఈఈ సుందరరామిరెడ్డి, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ అనిల్ కుమార్, ఎస్.ఎస్ లు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి..



గుంటూరు, పెన్ పవర్, మే, 15, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంను సమస్యల రహితంగా, అభివృద్ధి బాటలో ముందుకు సాగాలనే సంకల్పంతో వారానికి మూడు రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజా గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలు నేరుగా కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను తెలియజేస్తుండగా, వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేస్తూ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కారమవుతున్నాయని, మరికొన్నింటికి సమయం పట్టే పరిస్థితి ఉన్నా ప్రజలకు పూర్తి సమాచారం అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా 39 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం రూ.63,57,140 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. బడుగు బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిజమైన ఆపన్నహస్తంగా నిలుస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.

ప్రజలు అందజేసిన అర్జీలు:

మాలపాటి ప్రియాంక తనకు ఉద్యోగం కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

గుజ్జనగుండ్లకు చెందిన లంకపల్లి వేణుగోపాల్ దివ్యాంగుల కోటాలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరు శాంతినగర్ 4వ లైన్ ప్రాంత ప్రజలు తమ కాలనీలో డ్రైన్లు, రోడ్లు మంజూరు చేయాలని కోరారు.

నల్లచెరువు 20వ లైన్ లింక్ రెండవ అడ్డరోడ్డులో ర్యాంపు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వినతిపత్రం అందజేశారు.

అచ్చి రామలక్ష్మి తనకు టిడ్కో గృహం మంజూరు చేయాలని కోరారు.

గుజ్జనగుండ్ల ఆటో యూనియన్ సభ్యులు ట్రాఫిక్ సమస్యలు లేకుండా సర్కిల్ వద్ద సదుపాయాలు కల్పించుకునేందుకు అనుమతి ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు.

# రుణాల మంజూరు కోసం ప్రజలు.. ప్రజాప్రతినిధులను ఆశ్రయించాల్సిన పరిస్థితి రాకూడదు: ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు




నరసరావుపేట పెన్ పవర్ మే 15: బ్యాంకు రుణాలు పొందడం అనేది ప్రజల హక్కు అని, దాని కోసం వారు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు. శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ వి. సంజనా సిన్హా, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావులతో కలిసి పల్నాడు జిల్లా బ్యాంకు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

రుణాల కోసం వచ్చే వారిని మానవతా దృక్పథంతో చూడాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఆలస్యం లేకుండా రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. డాక్యుమెంట్లపై అవగాహన లేక ప్రజలు ప్రైవేట్ ఫైనాన్స్‌లను ఆశ్రయించి అధిక వడ్డీలతో నష్టపోతున్నారని, బ్యాంకు అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించి ఆ పరిస్థితిని చక్కదిద్దాలని సూచించారు. పల్నాడు జిల్లాలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి బ్యాంకు అధికారులు అండగా నిలవాలన్నారు. ముఖ్యంగా నరసరావుపేట, చిలకలూరిపేట ఆటోనగర్ ప్రాంతాల్లో కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం( పి.ఎం.ఇ.పి.జి ) రుణాల సంఖ్యను పెంచాలని ఎంపీ బ్యాంకు అధికారులకు సూచించారు. ఎన్ఐటీ, ఐఐటీ వంటి ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు విద్యా రుణాల (ఎడ్యుకేషన్ లోన్స్ ) పై ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించాలని అధికారులను కోరారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని వేగవంతం చేయాలని, విస్తృత స్థాయిలో ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని సోలార్ కనెక్షన్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన 86 వేల మంది అర్హత కలిగిన లబ్ధిదారులకు ఈ పథకం త్వరగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ గారు బ్యాంకు అధికారులను ఆదేశించారు.

అటవీ భూహక్కుల పట్టాదారులకు కూడా రుణాల మంజూరు చేసే అంశంపై చర్చించి, వారికి మేలు జరిగేలా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ క్షేత్రస్థాయిలో ప్రజలకు సమర్థవంతంగా చేరేలా బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సూచించారు.

# స్కిల్ అంటే శిక్షణ కాదు - జీవితాన్ని మార్చే శక్తి..పెమ్మసాని...



గుంటూరు, పెన్ పవర్, మే, 15, జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై గ్రామీణాభివృద్ధి ఒ కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్కిల్ డెవలప్మెంట్ అనేది కేవలం శిక్షణ కార్యక్రమం కాదు... యువత జీవితాలను మార్చే శక్తి. గత రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. అయితే తెనాలి – – బుర్రిపాలెం ప్రాంతంలో 100 మందికి శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రస్తుతం రసేటి ద్వారా సంవత్సరానికి 1,000 మందికి, సి. డి ఏ పి ద్వారా సుమారు 5,400 మందికి శిక్షణ ఇచ్చే సామర్థ్యం ఉంది. గత ఏడాది కొన్ని మౌలిక సదుపాయాల సమస్యల కారణంగా కేవలం 1,800 మందికే శిక్షణ ఇవ్వగలిగాం. ముఖ్యంగా హాస్టల్ సౌకర్యాలు కలిగిన శిక్షణ కేంద్రాల కొరత ఒక ప్రధాన సమస్యగా ఉంది. ఈ సమస్యను అధిగమించేందుకు సమీపంలో మూతపడిన ఇంజనీరింగ్ కళాశాలలను వినియోగంలోకి తీసుకురావడంపై పరిశీలిస్తున్నాం. ప్రస్తుతం 6,500 మంది ఉన్న శిక్షణ సామర్థ్యాన్ని గుంటూరు ప్రాంతంలో 15 వేల నుంచి 17 వేల మందికి పెంచడమే మా లక్ష్యం. యువతకు ఉద్యోగాలు రావాలంటే డిగ్రీతో పాటు నైపుణ్యాలు కూడా తప్పనిసరి. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ఈ ప్రాంత యువతకు గరిష్టంగా అందించే దిశగా కృషి చేస్తున్నాం స్కిల్ డెవలప్మెంట్ ఫెసిలిటేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ , కలెక్టర్ మరియు ఈ కార్యక్రమంలో భాగస్వాములైన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# సైకిల్‌పై పది కిలోమీటర్ల ప్రయాణం.. మండుటెండలో మంత్రి నిమ్మల సాహసం!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు తీరు విలక్షణంగా ఉంటుంది. ఆయన ఏం చేసినా తనదైన మార్కు కచ్చితంగా వేస్తారు. అధికార దర్పానికి కాస్త దూరంగా ఉండే మంత్రి నిమ్మల.. సోషల్ మీడియాను ఆకర్షించే పనులకు మాత్రం చాలా దగ్గరగా ఉంటారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తుంటారు. ఏపీ కేబినెట్ మంత్రుల్లో అందరికంటే భిన్నంగా నడుచుకుంటూ సోషల్ మీడియా దృష్టిని ఆకర్షిస్తున్న మంత్రి నిమ్మల తాజాగా మరో సాహసం చేశారు. ఆ వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. టీడీపీ శ్రేణులు కూడా మా మంత్రి కష్టం చూడండి అంటూ ట్రెండింగ్ చేస్తున్నారు.

చమురు సంక్షోభం నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపు చర్యలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి బడా నేతలు తమ కాన్వాయ్ ల్లో కార్ల సంఖ్యను సగానికి తగ్గించుకుంటున్నారు. ప్రధాని కేవలం రెండు కార్లలోనే తిరుగుతుండగా, సీఎం చంద్రబాబు తన కాన్వాయ్ వాహనాలను కూడా పరిమితం చేశారు. ఇక క్యాబినెట్ మంత్రులు కూడా తమ వాహన శ్రేణిని తగ్గించుకోవాలని సలహా ఇచ్చారు. అంతేకాకుండా ప్రతి శుక్రవారం నో వెహికల్ డేగా పరిగణించాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి ఆదేశాలను పాటించాలనే ఉద్దేశంతో మంత్రి నిమ్మల శుక్రవారం తన కారును పక్కన పెట్టేశారు. విజయవాడ బెంజ్ సర్కిల్ కి సమీపంలో ఉన్న తన క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి నివాసానికి దాదాపు పది కిలోమీటర్ల దూరం సైకిల్ పై వెళ్లారు. మండుటెండలో మంత్రి నిమ్మల ఒక్కరే చకచక సైకిల్ తొక్కుకుంటూ వెళ్లడం స్థానికులను అబ్బురపరిచింది. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అసలే విజయవాడలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటి వాతావరణంలో ట్రాఫిక్ ను దాడుకుంటూ మంత్రి సైకిల్ పై ముందుకు సాగిపోవడం వైరల్ అవుతోంది. ఇక మంత్రి నిమ్మల మాదిరిగా చంద్రబాబు క్యాబినెట్ లో కీలక బాధ్యతలు చూస్తున్న ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర కూడా నో వెహికల్ డే పాటించారు. కాకపోతే ఆయన తన సొంత నియోజకవర్గమైన మచిలీపట్నంలో తన నివాసం నుంచి పార్టీ కార్యాలయానికి సైకిల్ వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలను పాటిస్తానని ప్రకటించారు. ఇలా ఏపీకి చెందిన ఇద్దరు మంత్రుల ఫొటోలు,

వీడియోలు సోషల్ మీడియాలో మెరుస్తుండటంపై ఆసక్తికర కామెంట్లు వస్తున్నాయి. చమురు సంక్షోభం నేపథ్యంలో దేశంలోని పలువురు ప్రజాప్రతినిధులు హంగు ఆర్భాటాలకు దూరంగా ఉంటామని చెప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం పొలిటీషియన్స్ అంతా ప్రచారం కోసం ఈ ట్రెండ్ ను ఫాలో అవుతున్నారా? లేక నిజంగా నా దేశం నా బాధ్యత అన్న సిద్ధాంతానికి కట్టుబడే ఇలా చేస్తున్నారా? అన్నది విస్తృత చర్చగా ఉంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## 23 నెలలు.. 23 లక్షల కోట్లు.. 24 లక్షల ఉద్యోగాలు.. చంద్రబాబు మైండ్ బ్లోయింగ్ లెక్కలు

**విజయవాడ, మే 15, పెన్ పవర్:** పుట్టిపర్తి వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర లెక్కలు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల్లో సాధించిన ప్రగతిని గణాంకాలతో సహా వివరించారు. పుట్టపర్తిలో ఫైటర్ జెట్ తయారీ కేంద్రం నిర్మాణానికి రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. అనంతరం సభలో ప్రసంగించిన సీఎం చంద్రబాబు గత పాలనలో రాష్ట్రంలో తీవ్ర విధ్వంసం చేశారని ఆరోపించారు. "పరిశ్రమలను తరిమేశారు, సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఆ గండం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో 'ఏపీ బ్రాండ్'ను మళ్లీ పునరుద్ధరించామని" వెల్లడించారు. ఈ కొద్ది కాలంలోనే... కేవలం 23 నెలల్లోనే రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులను మనం సాధించగలిగాం. వీటి ద్వారా రానున్న రోజుల్లో మన రాష్ట్రంలో దాదాపు 24 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా మూడు భారీ 'ఎకనామిక్ రీజియన్లు' ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి అంతర్జాతీయ దిగ్గజాలు రాగా, త్వరలోనే రిలయన్స్, బీపీసీఎల్ వంటి భారీ ప్రాజెక్టులు వస్తున్నాయి. సామాజిక బాధ్యతతో అనంతపురంలో సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు విదేశీ విరాళాల విషయంలో సమస్య వస్తే, మంత్రి లోకేష్ కేంద్రంతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించారు. అదీ మన ప్రభుత్వ పనితీరు అంటూ ముఖ్యమంత్రి వివరించారు. రాయలసీమలో ఇనుపఖనిజం, సున్నపు రాయి లాంటి ఖనిజ వనరుల్ని సమర్థంగా వినియోగించుకుంటామని సీఎం వివరించారు. కడప స్టీల్ ప్లాంటును జూన్ లో ప్రారంభిస్తామని, 2027 డిసెంబరు నాటికి పూర్తి చేస్తామని అన్నారు. స్టీల్, సిమెంట్ ప్లాంట్లు, సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు సీమ కేంద్రంగా మారుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. డిఫెన్స్, స్పేస్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ లాంటి పరిశ్రమలతో రాయలసీమ రతనాల సీమగా మారుతుందన్నారు. కొప్పర్తి పారిశ్రామిక నోడ్ ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్ గా మారుతుందని, తిరుపతిలో రాయల్ ఎన్ ఫీల్డ్ ప్లాంట్, శ్రీహరికోట సమీపంలో స్పేస్ సిటీ ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారు. కియా పరిశ్రమలో తయారైన 18 లక్షల కార్లు 80 దేశాల్లో తిరుగుతున్నాయని వెల్లడించారు. ఇక త్వరలో కర్నూలు జిల్లాలో జొన్నగిరిలో ప్రారంభమయ్యే గోల్డ్ మైన్ పైన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వివరాలు వెల్లడించారు. మనకు గోల్డెన్ ఛాన్స్ అంటూ చెప్పిన చంద్రబాబు గతంలో గోల్డ్ అంటే KGF గుర్తుకు వచ్చేది. ఇప్పుడు గోల్డ్ అంటే JGF గుర్తుకు రాబోతుందని అన్నారు. కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్ (JGF) రాష్ట్రానికి వరంగా మారనుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో ప్రారంభించనున్న ఈ గోల్డ్ మైన్ నుంచి తొలి ఏడాది 600 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నామని తెలిపారు. ఏటా ఉత్పత్తి సామర్థ్యం పెంచుతామని, దేశ అవసరాలు తీర్చేలా బంగారం ఉత్పత్తికి చర్యలు తీసుకుంటామని సీఎం వివరించారు.

## గ్రేటర్ సిటీలుగా విజయవాడ, తిరుపతి

**విజయవాడ, మే 15, పెన్ పవర్:** ఏపీలో రెండు నగరాలు గ్రేటర్ సిటీలుగా మారనున్నాయి. విజయవాడ, తిరుపతిలకు గ్రేటర్ హోదా రానుంది. ఈ రెండు నగరాల్లో 138 పంచాయతీల విలీన ప్రతిపాదనల్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. గ్రేటర్ విశాఖపట్నంలో మరో 63 పంచాయతీలను చేర్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈమేరకు గ్రామాల విలీనానికి సంబంధించి అంశంపై ఫోకస్ పెట్టారు. త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నారు..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో రెండు నగరాలను 'గ్రేటర్' హోదాకు మార్చబోతోంది. విజయవాడ, తిరుపతి నగరాల గ్రేటర్ ప్రతిపాదనలకు సంబంధించి మరో అప్డేట్ వచ్చింది. ఏపీ ప్రభుత్వం రెండు నగరాల విస్తీర్ణం పెంచేందుకు.. 10 మండలాల్లోని 138 గ్రామ పంచాయతీలను విలీనం చేసే అంశాన్ని పరిశీలిస్తోంది. గ్రేటర్ విశాఖపట్నం పరిధిలోకి మరో 64 పంచాయతీలను విలీనం చేసే ప్రతిపాదనల్ని పరిశీలిస్తున్నారు. రాష్ట్రంలో జనగణన పూర్తయ్యేలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నారు. వాస్తవానికి గ్రేటర్ నగరాల ప్రతిపాదనలపై ఇప్పటికే నిర్ణయం తీసుకోవాల్సింది కానీ జనగణన కారణంగా పక్కన పెట్టారు. విజయవాడ గ్రేటర్ సిటీ ప్రతిపాదనలో భాగంగా ఆ్న మండలాల్లో ఉన్న 75 పంచాయతీలను కార్పొరేషన్‌లో విలీనం చేయాలని 2014-2019 మధ్య ప్రతిపాదనలు వచ్చాయి. కానీ గత ఐదేళ్లు ఈ ప్రతిపాదనల్ని పక్కన పెట్టారు. కూటమి ప్రభుత్వం తాజాగా ఈ ప్రతిపాదనల్ని మళ్లీ తెరపైకి తీసుకొచ్చింది. విజయవాడ గ్రేటర్ కార్పొరేషన్ ఏర్పాటైతే కేంద్రం నుంచి నిధులు కూడా వస్తాయి.. అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుంది.. అందుకే ఈ ప్రక్రియన వేగవంతం చేయనున్నారు. విజయవాడలోకి ఇప్పటికే చుట్టుపక్కల ఉన్న ఎన్నో గ్రామాలు, పట్టణాలు కలిసిపోయాయి.. కానీ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల హోదాలోనే ఉన్నాయి. అందుకే అభివృద్ధికి అవకాశం లేకుండా పోయింది. అందుకే విలీన ప్రక్రియను పూర్తిచేసి విజయవాడను గ్రేటర్ కార్పొరేషన్‌గా మార్చాలని భావిస్తున్నారు. తిరుపతిని గ్రేటర్ కార్పొరేషన్‌గా ఏర్పాటు, గ్రామాల విలీనానికి సంబంధించి గతేడాది తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపారు. తిరుపతి రూరల్, రేణిగుంట, చంద్రగిరి మండలాల్లోని 64 గ్రామాలను గ్రేటర్ తిరుపతిలోకి విలీనం చేయాలని ప్రతిపాదించారు. ఇప్పటికే మంగళం, అవిలాలలు తిరుపతి నగరంలో కలిసిపోయాయి.. అవి పంచాయతీలుగా ఉండటంతో అభివృద్ధి పనులు నిలిపోయాయి. ప్రతిపాదించిన గ్రామాలతో పాటుగా నగరంలో కలిసిన ప్రాంతాలతో గ్రేటర్ తిరుపతి నగరపాలక సంస్థను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. విలీన ప్రక్రియపై త్వరలోనే క్లారిటీ వస్తుంది అంటున్నారు. గ్రేటర్ విశాఖపట్నంలోకి 64 గ్రామాలను విలీనం చేయాలని ప్రతిపాదించారు. ఈ గ్రామాలు ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లో ఉన్నాయి. తాజాగా ప్రతిపాదించిన గ్రామాల్లో 60శాతం నగరంలో కలిసిపోయాయి. అందుకే ఈ పంచాయతీలను గ్రేటర్ పరిధిలోకి తీసుకుంటే మరింత అభివృద్ధి చెందుతాయని భావిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా గ్రామాల విలీనం చాలా ముఖ్యమని చెబుతున్నారు. గతంలో అనకాపల్లి, భీమిలి, గాజువాక మున్సిపాలిటీలు గ్రేటర్ విశాఖపట్నంలో విలీనమైన తర్వాతే అభివృద్ధి చెందాయని చెబుతున్నారు. మొత్తం మీద విజయవాడ, తిరుపతి గ్రేటర్ సిటీలుగా మారబోతున్నాయి.. విటు గ్రేటర్ విశాఖపట్నంలో మరికొన్ని గ్రామాలు విలీనంకానున్నాయి

## జగన్ మావిగన్ యూ టర్న్...

**విజయవాడ, మే 15, పెన్ పవర్:** ఏపీ రాజకీయాల్లో ఒకప్పుడు మూడు రాజధానుల మంత్రం పఠించిన వైసీపీ హఠాత్తుగా మావిగన్ అనే ఊహాజనిత రాజధానిని ప్రకటించింది. జగన్ రెడ్డి ప్రకటించిన ఆ రాజధాని కాస్తా ఇప్పుడు ఆ పార్టీకి మింగుడు పడని వ్యవహారంగా మారింది. అమరావతికి పోటీగా అత్యంత ఖర్చు తక్కువతో ఈ కారిడార్‌ను అభివృద్ధి చేయవచ్చని అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదించినా, అది క్షేత్రస్థాయిలో ప్రజల ఆదరణ పొందకపోగా.. తీవ్ర స్థాయిలో ఎకసెక్కాలకు గురవుతోంది. సోషల్ మీడియాలో వస్తున్న సెటైర్లు, విమర్శలకు సమాధానం చెప్పుకోలేక ఇప్పుడు వైసీపీ శ్రేణులు ఈ అంశంపై వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నాయి. అమరావతిని అవినీతి గనిగా అభివర్ణిస్తూ, దానికి ప్రత్యామ్నాయంగా మావిగన్ మోడల్‌ను తెరపైకి తెచ్చినప్పుడు వైసీపీ నేతలు ఆకాశమే హద్దుగా మాట్లాడారు. కానీ, అది కేవలం ఒక ఊహాజనిత పదంగానే మిగిలిపోయిందని, దానికి ఎలాంటి శాస్త్రీయ పునాది లేదని మేధావుల నుంచి వచ్చిన విమర్శలతో ఆ పార్టీ డిఫెన్స్‌లో పడింది. అసలు మావిగన్ అనే పేరు వినగానే జనాల్లో వస్తున్న నవ్వులు చూశాక, ఈ అంశంపై చర్చ పెడితే పరువు పోవడం ఖాయమని గ్రహించిన నేతలు.. ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. రోజా వంటి వారు సైతం ఇప్పుడు ఆ రెండు ప్రాంతాలు ఒక్కటే కదా అంటూ సర్దుబాటు మాటలు మాట్లాడుతుండటం ఆ పార్టీలో నెలకొన్న అయోమయానికి నిదర్శనం. అమరావతికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన గుర్తింపు ఇచ్చి, నిధులు కూడా మంజూరు చేస్తున్న తరుణంలో మావిగన్ ప్రస్తావన వైసీపీకి సెల్ఫ్ గోల్‌లా మారింది. ఒకవైపు అమరావతిలో పనులు శరవేగంగా జరుగుతుంటే, కేవలం ప్లాన్-బి అంటూ లేని కారిడార్ గురించి మాట్లాడటం వల్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గుతుందని ఆ పార్టీకి ఆలస్యంగా జ్ఞానోదయం అయినట్లు కనిపిస్తోంది.

# బాబు బాటలోనే లోకేష్.. మ్యాటర్ ఏంటంటే... !

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమికి నేతృత్వం వహిస్తున్న టిడిపిలో ఒక చర్చ ఉంది. నాయకుల విషయంలో చంద్రబాబు సంతృప్తి చెందడం అనేది చాలా కష్టమైన విషయం అనే భావన నాయకులు ఆది నుంచి వినిపిస్తున్నారు. తాము ఎంత పని చేసినప్పటికీ చంద్రబాబు అంత త్వరగా సంతృప్తి చెందరని, మరింత కష్టపడితే తప్ప మార్పులు వేయరని నాయకులు తరచుగా చెబుతూ ఉంటారు. గతంలో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో అనేకమంది నాయకులు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. చంద్రబాబును మెప్పించడం అంత తేలిక కాదని, తాము 100% కష్టపడితే చంద్రబాబు దగ్గర 10% కూడా మార్కులు రావని చాలామంది నాయకులు చెబుతూ ఉంటారు. పార్టీ విధానాలను గమనిస్తే ఇదే విషయం తెలుస్తుంది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను తను స్వయంగా తెలుసుకోవడంతో పాటు నాయకులు చెబుతున్న విషయాలను బేరీజు వేసుకొని చంద్రబాబు పోల్చి చూసుకుంటారు. ఆ తర్వాత నాయకుల విషయంలో నిర్ణయానికి వస్తారు. ఇది నాయకులకు ఒక రకంగా ఇబ్బందికర అంశమే అయినప్పటికీ పార్టీని డెవలప్ చేసే విషయంలో చంద్రబాబు నిర్ణయాన్ని తప్పు పట్టే అవకాశం లేదు. అయితే ఇప్పుడు పార్టీలో యువతరం వచ్చింది. పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ నియమితులయ్యారు. దీంతో ఈ వ్యవహారంపై నాయకులు ఆశలు పెట్టుకున్నారు. అంటే తాము పడుతున్న కష్టానికి మంచి మార్కులు వస్తాయి అని వారు అంచనా వేస్తున్నారు. కానీ, నారా లోకేష్ వ్యవహారాన్ని గమనించినప్పటికీ నాయకుల విషయంలో ఈ తరహా పరిస్థితి ఉండడం లేదని చెబుతున్నారు.



చంద్రబాబు మాదిరిగానే నారా లోకేష్ కూడా వ్యవహరిస్తున్నారన్నది పార్టీలో జరుగుతున్న అంతర్గత చర్చ. అంత తేలికగా నాయకులకు మార్కులు వేసే పరిస్థితి నారా లోకేష్ దగ్గర కూడా లేదని ఎంతో కష్టపడితే తప్ప ఆయన దగ్గర మార్పులు సంపాదించడం చాలా కష్టమని అంటున్నారు. రాయలసీమకు చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు ఇటీవల నారా లోకేష్ ను కలిశారు. తమ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, అదేవిధంగా ప్రజల సంతృప్తి అంశాలపై వారు ఒక నివేదికను అందజేశారు. కానీ ఇదే సమయంలో ఆయన వెంటనే వారిని పాఠశాలల పరిస్థితి ఏ విధంగా ఉంది.. మధ్యాహ్నం భోజనం పై వస్తున్న వార్తలు మీ దృష్టికి వచ్చాయా.. వాటి విషయంలో మీరు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు అని ప్రశ్నలు సంధించారు.

దీంతో వారు ఒక్కసారిగా అవాక్కయ్యారు. తాము ఒక కోణంలో ఆలోచిస్తే పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మరింత లోతుగా లోకేష్ ఆలోచించడంతో వారంతా మౌనంగా ఉండిపోయారు. కష్టపడే విషయంలో అన్ని కోణాలను పరిశీలనలోకి తీసుకుంటామని, ఏ చిన్న తేడా వచ్చిన నాయకులకు మార్కులు వేసేది లేదని ఈ సందర్భంగా లోకేష్ చెప్పారు. అంటే ఒక రకంగా చంద్రబాబు బాటలోనే నారా లోకేష్ కూడా పయనిస్తున్నారనే విషయం నాయకులకు స్పష్టమైనది. దీనిని బట్టి నాయకులు తమ పని విధానాన్ని తమ ఆలోచన విధానాన్ని ప్రజలకు చేరువ అయ్యే విధానాన్ని కూడా మరింతగా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం స్పష్టం అవుతోంది.

# 'జగన్ వస్తే.. ఇవి ఉండవ్'- టీడీపీ కొత్త ప్రచారం.. !



**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పరిశీలించిన తర్వాత ఏపీలో అనేక మార్పులు వస్తాయన్న వాదన బలంగా వినిపిస్తోంది. ప్రధానంగా గత ప్రభుత్వాల పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన పార్టీలకు మాత్రమే తమిళనాడు అసెంబ్లీలో చోటు దక్కింది. కానీ ఏపీ విషయానికి వచ్చేసరికి గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలను జగన్ వచ్చిన తర్వాత 2019 -24 మధ్య రద్దు చేశారు. వీటిలో ప్రధానంగా అన్నా క్యాంటీన్, షాదీ ముబారక్ వంటి కీలక పథకాలు ఉన్నాయి.

అదే విధంగా ఉన్నత విద్యను అభ్యసించే వారికి విదేశాలకు వెళ్లే సదుపాయాన్ని కూడా దాదాపు తీసేశారు. ఇవన్నీ వైసీపీ ప్రభుత్వానికి తీవ్ర ఇబ్బందులు కలిగించాయి. అదే సమయంలో టిడిపికి అనుకూల ఓటు బ్యాంకు ను పెంచాయి. దీనిని గమనించిన చంద్రబాబు వైసీపీ అమలు చేసిన పథకాలను కొనసాగిస్తామని గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అలాగే వాటిని కొనసాగిస్తున్నారు. ఉదాహరణకు అమ్మబడి పేరుతో వైసిపి హయంలో అమలు చేసిన పథకాన్ని తల్లికి వందనం పేరుతో మరింత బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లారు.

అదే విధంగా రైతు భరోసా పేరుతో వైసిపి అమలు చేసిన పథకాన్ని అన్నదాత సుఖీభవ పేరుతో అమలు చేస్తున్నారు. అదే సమయంలో అన్న క్యాంటీన్లను తిరిగి తెరిచారు. రాష్ట్రవ్యాప్తంగా వీటిని మరింత పెంచాలని కూడా భావిస్తున్నారు. వీటికి తోడు విదేశీ రుణాలు, షాదీ ముబారక్ వంటి పథకాలను కూడా పునరుద్ధరించారు. ఇక ఇప్పుడు వైసీపీ పరిస్థితి ఏంటి అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. టిడిపి అమలు చేస్తున్న పథకాలను కొనసాగిస్తారా అంటే తమ విధానాలు తమకు ఉన్నాయని ఇటీవల బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. దీన్ని బట్టి టిడిపి అమలు చేస్తున్న పథకాలు వైసీపీ వస్తే తీసేసే ప్రమాదం ఉందన్నది స్పష్టమవుతుంది. ఇది ఎన్నికల సమయంలో స్పష్టంగా ఆ పార్టీకి ఇబ్బందికర పరిణామాలు సృష్టించడం ఖాయం అవుతుంది. వీటిని టార్గెట్గా చేసుకుని టిడిపి ఇప్పుడు ప్రచారం చేయాలని నిర్ణయించుకుంది. ప్రస్తుతం అమలవుతున్న పథకాలను వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలిస్తే పూర్తిగా రద్దు చేస్తుందని ప్రధానంగా మహిళలకు ఉచితంగా అమల్లోచేస్తున్న బస్సు ప్రయాణాలు రద్దవుతాయని చెప్పనుంది. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలను కూడా రద్దు చేస్తారని ప్రచారం చేయాలని టిడిపి నిర్ణయించింది. తద్వారా వైసిపిని అడ్డుకునేందుకు సాధ్యమైనన్ని వ్యూహాలను అమలు చేయాలని టిడిపి నాయకత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. మహానాడు వేదికగా దీనికి సంబంధించి ప్రకటన చేయనున్నారు. ఎలా చూసుకున్నప్పటికీ ప్రజల్లో విస్తృతంగా ఉన్న కొన్ని పథకాల విషయంలో వైసిపి మారకపోతే కష్టం అనే భావన వినిపిస్తోంది.

# హైదరాబాద్‌లో SRH, RCB మ్యాచ్ టికెట్ ధరలు భారీగా పెంపు.. కోహ్లీ ఫ్యాన్స్ ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్: ఐపీఎల్ 19లో భాగంగా 2026, మే 22న హైదరాబాద్?లోని ఉప్పల్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ జట్లు తలపడనున్నాయి. ఈ సీజన్?లో హైదరాబాద్?లో ఇదే లాస్ట్ మ్యాచ్ కావడం.. మరోవైపు ఆర్సీబీ, కోహ్లీ ఫ్యాన్స్ స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు పెద్ద ఎత్తున ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ఈ మ్యాచ్ టికెట్లకు భారీ డిమాండ్ నెలకొంది.
ఈ డిమాండ్‌ను క్యాష్ చేసుకుంటూ మ్య?్యచ్ టికెట్ ధరలను ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం భారీగా పెంచింది. టికెట్ రేట్లను డబుల్ చేసింది. ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ బుకింగ్స్ శుక్రవారం (మే 15) డిస్ట్రిక్ యాప్?లో ఓపెన్ అయ్యాయి. బుకింగ్స్ ఓపెన్ అయిన నిమిషాల్లోనే టికెట్ల కోసం అభిమానులు పోటీపడ్డారు. ప్రస్తుతం వెయిటింగ్‌లో లక్షల మంది ఫ్యాన్స్ ఉన్నారు.
లక్షల సంఖ్యలో వెయిటింగ్ చూపిస్తే.. టికెట్ దొరకడమేలా అంటూ మండిపడుతున్నారు ఫ్యాన్స్. కాసేపట్లో సోల్డ్ ఔట్ అని పెట్టి.. టికెట్లను బ్లాక్ మార్కెట్ లోకి మళ్లిస్తున్నారని ఆరోపిస్తున్నారు ఫ్యాన్స్. బ్లాక్ టికెట్ దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు ఫ్యాన్స్. ముఖ్యంగా కోహ్లీ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. టికెట్ ధరలు భారీగా పెంచడమే కాకుండా అసలు టికెట్లు అందుబాటులో లేకుండా చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన ధరలు ఇవే
950 టికెట్ 2000 కి
1500 ఉన్న టికెట్ 3000 కి
1910 ఉన్న టికెట్ 3500 కి
2500 ఉన్న టికెట్ 4500 కి
4500 ఉన్న టికెట్ 6000 కి
7000 ఉన్న టికెట్ ధర 10 వేల రూపాయలకు
23 వేలు ఉన్న బాక్స్ టికెట్ ధర 30 వేల రూపాయలకు
30 వేలు ఉన్న కార్పోరేట్ బాక్స్ టికెట్ ధర 45 వేలకు పెంపు

# ఆర్సీబీలోకి కొత్త ప్లేయర్.. నువాన్ తుషారా రిప్లేస్‌మెంట్ ప్రకటించిన బెంగళూర్





**హైదరాబాద్ పెన్ పవర్:** బెంగళూర్: ప్లే ఆఫ్స్ ముంగిట డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ (ఆర్సీబీ) జట్టులో కీలక మార్పు చోటు చేసుకుంది. శ్రీలంక పేసర్ నువాన్ తుషార్ స్థానంలో ఇంగ్లాండ్ సీనియర్ బౌలర్ రిచర్డ్ గ్లీసన్ ఆర్సీబీ జట్టులోకి వచ్చారు. ఈ విషయాన్ని ఆర్సీబీ యాజమాన్యం శుక్రవారం (మే 15) అఫిషియల్?గా అనౌన్స్ చేసింది. శ్రీలంక క్రికెట్ బోర్డు నుంచి ఎన్వోసీ రాకపోవడంతో ఐపీఎల్ టోర్నీకి దూరమైన నువాన్ తుషారా స్థానంలో ఇంగ్లాండ్ పేసర్ రిచర్డ్ గ్లీసన్?ను రూ. 1.6 కోట్లకు జట్టులోకి తీసుకున్నట్లు ఆర్సీబీ ప్రకటించింది. 38 ఏళ్ల గ్లీసన్? ఇంగ్లాండ్ తరపున ఆరు అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించి తొమ్మిది వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ 2024లో చెన్నై సూపర్ కింగ్స్, ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ తరఫున ఆడాడు. కానీ అతడికి పెద్దగా అవకాశాలు రాలేదు. కీలకమైన నాకౌట్ పోరులో ఈ అనుభవజ్ఞుడైన పేసర్ తమ బౌలింగ్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తాడని ఆర్సీబీ భావిస్తోంది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన ఆర్సీబీ అందుకు తగ్గట్లుగా ఆడుతోంది. ఈ సీజన్?లో ఇప్పటి వరకు 12 మ్యాచులు ఆడిన ఆర్సీబీ 8 విజయాలు, నాలుగు పరాజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. 16 పాయింట్లతో ఆర్సీబీ ప్లే ఆఫ్స్ బెర్తును దాదాపు ఖరారు చేసుకుంది.

# అలాంటి పరిస్థితుల్లో ఆడలేను: వన్డే రిటైర్మెంట్‌పై కోహ్లీ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్?కు గుడ్ బై చెప్పిన భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కేవలం వన్డేలు మాత్రమే ఆడుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వన్డే రిటైర్మెంట్?, 2027 వన్డే వరల్డ్ కప్?లో ఆడటంపై కోహ్లీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను జట్టులో కొనసాగాలంటే పరస్పర గౌరవం ఉండాలని.. అంతేకానీ ప్రతిసారీ నా సత్తా నిరూపించుకోవాల్సి వస్తే అలాంటి పరిస్థితుల్లో తాను ఉండలేనని పరోక్షంగా బీసీసీఐకి తేల్చిచెప్పారు. తనకు ఆటపై ఎంతో నిబద్ధత, గౌరవం ఉందని.. ఆట కోసం తాను ఏమైనా చేస్తానని.. ఇదే సమయంలో అవతలి వైపు నుంచి కూడా తనకు గౌరవం ఇవ్వాలని.. అలాకాకుండా జట్టులో స్థానం కోసం పదే పదే నా సామర్థ్యాన్ని నిరూపించుకోవాలనే పరిస్థితులను తాను కోరుకోవడం లేదని.. అలాంటి పరిస్థితుల్లో ఆడటం తనకు ఆసక్తి లేదని స్పష్టం చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) పాడ్‌కాస్ట్‌లో స్పోర్ట్స్ ప్రెజెంటర్ మయంతి లాంగర్‌తో కోహ్లీ మాట్లాడుతూ వన్డే రిటైర్మెంట్, 2027 వన్డే వరల్డ్ కప్?లో ఆడటం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. "నా ఆలోచన విధానం చాలా స్పష్టం. నా అవసరం ఉందనుకుంటే జట్టులో భాగస్వామ్యం అవుతా. తాను జట్టులో కొనసాగాలంటే పరస్పర గౌరవం ఉండాలి. ప్రతిసారీ నా సామర్థ్యం నిరూపించుకోవాల్సి వస్తే అలాంటి పరిస్థితుల్లో తాను ఉండలేను. ఎందుకంటే నా సన్నాహాల పట్ల నిజాయితీగా ఉన్నాను. ఆటను ఎదుర్కొనే విధానంలో నిజాయితీగా ఉంటా. ఏకాగ్రతతో కష్టపడతా. నా క్రికెట్ కెరీర్‌లో నాకు లభించిన ప్రతిదానికీ నేను దేవునికి రుణపడి ఉంటా. నేను ఆడటానికి వచ్చినప్పుడు ఏకాగ్రతతో ఆడతా. భారత క్రికెట్ పట్ల తన నిబద్ధత ఎన్నడూ మారలేదు. ఇన్నేళ్లుగా తన కెరీర్‌ను తీర్చిదిద్దిన అదే క్రమశిక్షణ, తీవ్రతతో తాను సన్నద్ధమవుతూనే ఉన్నాను" అని కీలక వ్యాఖ్యలు చేశారు కోహ్లీ. తాను ఫిట్ నెస్ విషయంలో ఇప్పటికీ కాంప్రమైజ్ అవ్వనని.. ఒక వన్డే మ్యాచ్‌లో 40 ఓవర్ల పాటు బౌండరీ చుట్టు పరిగెత్తామన్న పరిగెత్తుతానని.. దానికి తగినట్టుగానే సిద్ధమవుతానని తెలిపారు. 50 ఓవర్ల పాటు ప్రతి బంతిని నా కెరీర్‌లో ఆడబోయే చివరి బంతిగా భావించి ఆడతాననే చెప్పుకొచ్చారు. జట్టు కోసం నాతో సాధ్యమైనదంతా చేస్తానన్నారు. జట్టు కోసం ఇంత అంకితభావంతో పని చేసినప్పటికీ జట్టులో స్థానం కోసం పదే పదే నా సామర్థ్యాన్ని నిరూపించుకోవాల్సి వస్తే అలాంటి పరిస్థితుల్లో ఆడటం తనకు ఇష్టం లేదన్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలనుకుంటున్నానని.. అందుకు తగ్గట్లుగా సన్నద్ధమవుతున్నాని తెలిపారు. భారత్ తరఫున ప్రపంచ కప్ ఆడటం అద్భుతమని అన్నారు. కోహ్లీ వ్యాఖ్యలను నిశితంగా పరిశీలిస్తే అతడికి బీసీసీఐతో గ్యాప్ ఉన్న మాట వాస్తవమేనని అంటున్నారు క్రీడా విశ్లేషకులు.

# మరో విడాకులు: 4 ఏళ్ల వైవాహిక బంధానికి మౌనిరాయ్ బ్రేకప్

గ్లామర్ ప్రపంచంలో జంటలు విడిపోవడం అనేది ఇటీవలి కాలంలో సర్వసాధారణంగా మారిపోయింది. రంగుల కలలు, విలాసవంతమైన జీవనశైలి, ఆర్థిక స్వేచ్ఛ వంటివి అప్పుడప్పుడు వ్యక్తిగత విభేదాలకు లేదా ఈగోలకు దారితీస్తున్నాయనే విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇటీవల నటి హన్సిక తన వైవాహిక జీవితంలో తలెత్తిన వివాదాలు, విడాకుల కథనాలతో నిరంతర వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. కొద్దిరోజులుగా మౌనిరాయ్ పైనా ఇలాంటి పుకార్లు కొనసాగుతున్నాయి. ఇంతలోనే ఇప్పుడు నటి మౌనీ రాయ్ కూడా తన భర్త సూరజ్ నంబియార్ నుంచి విడిపోతున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. గత నాలుగు ఏళ్లుగా వైవాహిక బంధంలో ఉన్న ఈ జంట సోషల్ మీడియాలో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడంతో విడాకుల వార్తలు మొదట బయటకు వచ్చాయి. ఈ క్రమంలో మౌనీ రాయ్ పరపతిని, డబ్బును ఆమె భర్త వాడుకుని మోసం చేశాడంటూ మీడియాలో కొన్ని కథనాలు వెలువడ్డాయి. అయితే ఈ తప్పుడు ప్రచారాలను మౌనీ- సూరజ్ తీవ్రంగా ఖండించారు. తమ సంబంధం గురించి వస్తున్న కల్పిత కథనాలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని.. కేవలం సంచలనం కోసమే ఇలాంటి వార్తలను సృష్టిస్తున్నారని వారు అసహనం వ్యక్తం చేశారు. పరిస్థితిని గమనించిన ఈ జంట ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేస్తూ... తాము విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు అధికారికంగా ధ్రువీకరించారు. తమ వ్యక్తిగత ప్రాధాన్యతలు మారుతున్న తరుణంలో పరస్పర గౌరవంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. విడిపోయినా భవిష్యత్తులో మంచి స్నేహితులుగా కొనసాగుతామని.. ఈ క్లిష్ట సమయంలో తమ ఏకాంతానికి భంగం కలిగించవద్దని మీడియాను, అభిమానులను అభ్యర్థించారు. ప్రైవసీని గౌరవించడం అత్యవసరమని వారు స్పష్టం చేశారు. సెలబ్రిటీల జీవితాల్లో జరిగే ఇలాంటి సంఘటనలు తరచుగా మీడియాలో చర్చనీయాంశమవుతుంటాయి. ఒకరి వ్యక్తిగత జీవితాన్ని అడ్డు పెట్టుకుని అసత్య ప్రచారాలు చేయడం సరికాదని ఈ జంట తమ నోట్‌లో ఘాటుగానే స్పందించారు. తాము విడిపోతున్న విషయాన్ని ప్రైవేట్‌గా, సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి సమయం కావాలని వారు కోరారు. వివాహ బంధం ముగిసినా... ఒకరిపై ఒకరికి ఉన్న గౌరవాన్ని కాపాడుకుంటూ విడిపోవడమే ఉత్తమమని వారు భావిస్తున్నారు.
ఏది ఏమైనా మౌనీ రాయ్ – సూరజ్ నంబియార్ విడిపోవడం బాలీవుడ్ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. సెలబ్రిటీలు తమ వ్యక్తిగత సమస్యలను బహిరంగపరచడానికి ఇష్టపడరు కాబట్టి.. వారి నిర్ణయాన్ని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఈ ప్రకటనతో ఇప్పటి వరకు వస్తున్న రకరకాల పుకార్లకు చెక్ పడినట్లయింది. భవిష్యత్తులో వారు తమ తమ కెరీర్‌లపై దృష్టి సారిస్తూ వ్యక్తిగత ప్రశాంతతను కోరుకుంటున్నారు.



ఇషా తల్వార్ మండుతున్న రెడ్ లుక్‌లో గ్లామ్ కోటియన్‌గా మారిపోయింది



మానస వారణాసి గ్రేస్ మరియు గ్లామర్‌తో స్పాట్‌లైట్‌ను దొంగిలించింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com